रजिस्ट्री सं. डि/२२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग 1
Part XVI Section
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | बुधवार | २७ दिसंबर १९८९ | ६ पुष १९११ | खंड–४ |
| No. 3 | New Delhi | Wednesday | 27th December 1989 | 6 Paush 1911 Saka | Vol.–4 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | బుధవారము | 27వ డిసెంబరు 1989 | 6వ పుష్య 1911 శక | సంపుటము–4 |

## MINISTRY OF LAW AND JUSTICE

## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 8th May, 1989/18, Vaisakh 1911 Saka

The translation in Telugu of the Court Fees Act, 1870 (Act 7 of 1870) is hereby published under the authority of the President and shall be deemed to be the authoritative text thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 8 మే. 1989/18 వైశాఖ 1911 శక.

ద కోర్టు ఫీజు యాక్టు 1870 (1870లోని 7వ చట్టము) యొక్క తెలుగు అనువాదము రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదమును ఆ చట్టమునకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠమైనట్లు భావించవలెను.



C. A. 8—88—1

# న్యాయస్థాన ఫీజు చట్టము, 1870

(1870లోని 7వ చట్టము.)

[ 11 మార్చి, 1870 ]

## అధ్యాయము–1

### ప్రారంభిక

సంగ్రహ నామము.

1. ఈ చట్టమును న్యాయస్థాన ఫీజు చట్టము, 1870 అని పేర్కొనవచ్చును.

చట్టపు విస్తరణ.

ఇది 1956, నవంబరు 1వ తేదీకి అవ్యవహిత పూర్వము 'బీ' భాగము రాజ్యములలో చేరి యున్న రాజ్యక్షేత్రములకు మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

చట్టపు ప్రారంభము.

ఇది 1870, ఏప్రిలు మొదటి దినమున అమలులోనికి వచ్చును.

'సముచిత ప్రభుత్వము''నకు నిర్వచనము.

1–ఏ. ఈ చట్టములో, "సముచిత ప్రభుత్వము" అనగా, కేంద్ర ప్రభుత్వము క్రింద సేవ చేయు చున్న ఏ అధికారి సమక్షముననైనను సమర్పింపబడిన లేక సమర్పింపబడవలసిన దస్తావేజులకు సంబంధించిన ఫీజులు, లేక స్టాంపుల విషయమున ఆ ప్రభుత్వమనియు, ఏవేని ఇతర ఫీజులు, లేక స్టాంపుల విషయమున రాజ్య ప్రభుత్వమనియు అర్థము.

2. అనుకూలానుసరణ ఉత్తరువు, 1937 ద్వారా రద్దు చేయబడినది.

## అధ్యాయము–2

### ఉన్నత న్యాయస్థానములలోను, ప్రెసిడెన్సీ పట్టణములలోని లఘువ్యాజ్య న్యాయస్థానములలోను ఫీజులు.

ఉన్నత న్యాయ స్థానములలో వాటి ఆరంభికాధికారిత వైపున ఫీజుల వసూలు.

3. కేరళ, మైసూరు మరియు రాజస్థాన్‌లలోని ఉన్నత న్యాయస్థానములు మినహా ఇతర ఉన్నత న్యాయ స్థానములలోని (షరీపులు, అటార్నీలు కాకుండ) ఇతర గుమాస్తాలకును, అధికార్లకును తత్సమయమున చెల్లింపదగిన ఫీజులు :

లేక ఈ చట్టమునకు అనుబంధముగా ఉన్న అనుసూచి–1 లోని సంఖ్య 11 క్రింద మరియు అనుసూచి–2 లోని సంఖ్యలు 7, 12, 14, 20 మరియు 21 క్రింద అట్టి న్యాయస్థానములలో ప్రతియొక్కదానిలో విధింపదగిన ఫీజులు:

ప్రెసిడెన్సీ పట్టణముల లఘు వ్యాజ్య న్యాయ స్థానములలో ఫీజుల వసూలు.

ప్రెసిడెన్సీ పట్టణములలోని లఘు వ్యాజ్య న్యాయస్థానములలోను, వాటి వివిధ కార్యాలయములలోను తత్సమయమున విధింపదగిన ఫీజులు:

ఇందు ఇటు పిమ్మట తెలుపబడిన రీతిలో వసూలు చేయబడవలెను.

ఉన్నతన్యాయస్థానములలో వాటి అసాధారణ అధికారితలో ఫైలు మొదలగునవి చేయబడిన దస్తావేజులపై ఫీజులు.

4. ఈ చట్టమునకు అనుబంధముగా ఉన్న అనుసూచి–1, లేక అనుసూచి–2లో ఫీజు విధింపదగినవిగా నిర్దిష్ట పరచబడిన రకములలోని ఏ దస్తావేజైనను, సదరు ఉన్నత న్యాయస్థానములలో దేనియందైనను–

దానియొక్క అసాధారణ ఆరంభిక సివిలు అధికారితా వినియోగములోనైనను,

లేక దానియొక్క అసాధారణ ఆరంభిక క్రిమినలు అధికారితా వినియోగములోనైనను,

వాటి యొక్క అపీలు అధికారితలో.

లేక సదరు న్యాయస్థానపు ఒకరు, లేక అంతకెక్కువ మంది న్యాయాధీశుల యొక్క లేక డివిజను న్యాయస్థానము యొక్క సాధారణ ఆరంభిక సివిలు అధికారితా వినియోగములో ఈయబడిన తీర్పులు మినహా ఇతర తీర్పులపై అపీళ్లకు సంబంధించి దానియొక్క అధికారితా వినియోగములోనైనను,

లేక దాని అధీక్షణకు లోబడియుండు న్యాయస్థానముల నుండి వచ్చు అపీళ్లకు సంబంధించి దానియొక్క అధికారితా వినియోగములోనైనను,

లేక నిర్దేశ న్యాయస్థానముగా లేదా పునరీక్షణ న్యాయస్థానముగా దానియొక్క అధికారితా వినియోగములో నైనను,

నిర్దేశ న్యాయస్థానములు, లేక పునరీక్షణ న్యాయస్థానములు.

అట్టి దస్తావేజుకు సరియైన ఫీజుగ సదరు రెండు అనుసూచీలలో దేనియందైనను సూచింపబడిన ఫీజుకు తక్కువకాని మొత్తము అట్టి దస్తావేజు విషయమున ఫీజుగ చెల్లింపబడిననే తప్ప,

అట్టి న్యాయస్థానములో దాని సమక్షమునకు వచ్చిన ఏ కేసులోను ఫైలు చేయబడరాదు, ఎగ్జిబిట్‌గా గుర్తు వేయబడరాదు, లేక రికార్డులో వ్రాసియుంచబడరాదు, లేక దానిచే స్వీకరింపబడరాదు, లేదా ఈయబడరాదు.

5. ఈ అధ్యాయము క్రింద ఏదేని ఫీజు చెల్లింపబడునట్లు చూచుట తన కర్తవ్యమైయున్న అధికారికిని, ఎవరేని దావాదారుకు లేక అటార్నీకిని మధ్య ఫీజును చెలించవలసియున్నదా యను విషయమునగాని, ఎంత మొత్తము చెల్లించవలెనను విషయమునగాని అభిప్రాయభేదము ఏర్పడినప్పుడు, సదరు ఉన్నత న్యాయస్థానములలో దేనిలోనైనను అట్టి అభిప్రాయ భేదము ఏర్పడినప్పుడు ఆ ప్రశ్న వినిర్ధారక అధికారికి నిర్దేశింపబడవలెను, అతని అభిప్రాయములో ఆ ప్రశ్న సర్వ సాధారణ ప్రాముఖ్యముగలదైననే తప్ప, ఆ ప్రశ్నపై అతని నిర్ణయము అంతిమమైనదగును, ఆ ప్రశ్న సర్వసాధారణ ప్రాముఖ్యముగలదగు సందర్భములో, అతడు అట్టి ఉన్నత న్యాయస్థానపు ముఖ్య న్యాయమూర్తి యొక్క లేక ఈ విషయమున సాధారణముగ గాని, ప్రత్యేకముగగాని, ఆ ముఖ్య న్యాయమూర్తి నియమించునట్టి ఆ ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశుని యొక్క అంతిమ నిర్ణయము కొరకు ఆ ప్రశ్నను నిర్దేశించవలెను.

ఫీజు చెల్లించవలెనా లేక ఎంత మొత్తము చెల్లించవలెనను విషయముపై అభిప్రాయ భేదమేర్పడిన సందర్భములో ప్రక్రియ.

సదరు లఘు వ్యాజ్య న్యాయస్థానములలో దేనియందైనను ఏదేని అట్టి అభిప్రాయ భేదమేర్పడిన యెడల, ఆ ప్రశ్న న్యాయస్థానపు గుమాస్తాకు నిర్దేశింపబడవలెను, అతని అభిప్రాయములో ఆ ప్రశ్న సర్వసాధారణ ప్రాముఖ్యము గలదైననే తప్ప, ఆ ప్రశ్నపై అతని నిర్ణయము అంతిమమైనదగును, ఆ ప్రశ్న సర్వసాధారణ ప్రాముఖ్యముగలదగు సందర్భములో అతడు అట్టి న్యాయస్థానపు ప్రథమ న్యాయాధిశుని అంతిమ నిర్ణయము కొరకు ఆ ప్రశ్నను నిర్దేశించవలెను.

ముఖ్య న్యాయమూర్తి ఈ పరిచ్ఛేదపు ఒకటవ పేరా భావ పరిధిలో వినిర్ధారక అధికారిగ ఎవరు ఉండవలెనో ప్రఖ్యానించవలెను.

## అధ్యాయము-3

### ఇతర న్యాయస్థానములలోను, పబ్లికు కార్యాలయములలోను ఫీజులు

6. ఇందు ఇంతకుపూర్వము పేర్కొనబడిన న్యాయస్థానములలో తప్ప, ఈ చట్టమునకు అనుబంధముగా ఉన్న అనుసూచి-1, లేక అనుసూచి-2లో ఫీజు విధింపదగినవిగా నిర్దిష్టపరచబడిన రకములలోని ఏ దస్తావేజైనను అట్టి దస్తావేజుకు సరియైన ఫీజుగ సదరు రెండు అనుసూచీలలో దేనియందైనను సూచింపబడినదానికన్నా తక్కువ కాని మొత్తము అట్టి దస్తావేజు విషయమున ఫీజుగ చెల్లింపబడిననేతప్ప ఏ న్యాయస్థానములోనైనను ఫైలు చేయబడరాదు, ఎగ్జిబిటుగా గుర్తు వేయబడరాదు, లేక రికార్డులో వ్రాసియుంచబడరాదు, లేక ఏ పబ్లికు అధికారిచేనైననూ స్వీకరింపబడరాదు, లేదా ఈయబడరాదు.

ముఫసిల్ న్యాయస్థానములలోగాని, పబ్లికు కార్యాలయములలోగాని ఫైలు మొదలగునవి చేయబడిన దస్తావేజులపై ఫీజులు.

7. ఇందులో ఇటు పిమ్మట ఈ క్రింద పేర్కొనిన దావాలో ఈ చట్టముక్రింద ఫీజు ఎంత మొత్తము చెల్లింపబడవలెనో ఈ క్రింది విధముగా సంగణన చేయబడవలెను :—

కొన్ని దావాలలో చెల్లింపవలసిన ఫీజును సంగణన చేయుట;

(i) (హానిపరిహారము, లేక నష్టపరిహారము కొరకగు లేక భరణ—పోషణల, వార్షికముల లేదా నియత కాలికముగ చెల్లింపవలసిన ఇతర మొత్తముల బకాయీల కొరకగు దావాలతో సహా) డబ్బు రాబట్టుకొనుటకగు దావాలలో క్లెయిము చేయబడిన మొత్తమును బట్టి:

డబ్బు రాబట్టుకొనుట కొరకు;

(ii) భరణ—పోషణల, వార్షికముల లేక నియత కాలికముగ చెల్లింపవలసిన ఇతర మొత్తముల కొరకగ దావాలలో—దావా విషయ వస్తువు యొక్క విలువనుబట్టి మరియు అట్టి విలువ ఒక సంవత్సరమునకు ఎంత చెల్లింపవలసినదిగా క్లెయిము చేయబడినదో ఆ మొత్తమునకు పదిరెట్లుండునని భావించవలెను.

భరణ- పోషణ మరియు వార్షిక ముల కొరకు;

(iii) డబ్బు మినహా ఇతర చరాస్తి కొరకగు దావాలలో, విషయ వస్తువుకు మార్కెటు విలువ ఉన్న యెడల—దావా పత్రమును సమర్పించు తేదీన దానికి గల అట్టి విలువనుబట్టి :

మార్కెటు విలువగల ఇతర చరాస్తి కొరకు

(iv) ఈ క్రింది దావాలలో, అనగా :—

మార్కెటు విలువలేని చరాస్తి కొరకు;

(ఏ) విషయ వస్తువు మార్కెటు విలువ లేనట్టిదైనయెడల, ఉదాహరణకు, హక్కు మూలమునకు సంబంధించిన దస్తావేజుల విషయములో—చరాస్తి కొరకగు,

సమష్టి కుటుంబపు ఆస్తిలో వాటా హక్కును అమలు పరచుట;

(బీ) సమష్టి కుటుంబపు ఆస్తి అను ఆధారముపై ఏ ఆస్తిలోనైనను వాటా హక్కును అమలు పరచుటకగు,

ప్రఖ్యానాత్మక డిక్రీ మరియు పారిణామిక పరిహారము కొరకు.,

(సీ) పారిణామిక పరిహారము అర్థింపబడినయెడల ప్రఖ్యానాత్మక డిక్రీనికాని, ఉత్తరువునుగాని పొందుటకగు,

వ్యాదేశము కొరకు.,

(డి) వ్యాదేశమును పొందుటకగు,

అనుభోగ హక్కుల కొరకు.,

(ఈ) (ఇందులో వేరు విధముగా నిబంధనలు చేయబడని విషయములో) భూమి నుండి ఉత్పన్నమగు ఏదేని మేలును గురించిన హక్కు కొరకగు, మరియు

లెక్కలు తేల్చుట కొరకు.,

(ఎఫ్) లెక్కలు తేల్చుట కొరకగు,
దావాలలో—దావా పత్రములోగాని, అపీలు జ్ఞాపన పత్రములో గాని కోరబడిన పరిహారము ఎంత మొత్తమునకు మదింపు చేయబడినదో ఆ మొత్తమునుబట్టి:

అట్టి దావాలన్నింటిలోను కోరబడిన పరిహారము వాది ఎంత మొత్తమునకు మదింపుచేయునో ఆ మొత్తమును అతడు తెలియజేయవలెను:

భూమి, ఇండ్లు మరియు తోటల స్వాధీనముకొరకు.,

(V) భూమి, ఇండ్లు, మరియు తోటల స్వాధీనమును పొందుటకొరకగు దావాలో — విషయ వస్తువు యొక్క విలువను బట్టి మరియు అట్టి విలువ—

విషయ వస్తువు భూమి అయి యుండి, మరియు—

(ఏ) ఆ భూమి ప్రభుత్వమునకు సాలీనా శిస్తు చెల్లించుచుండు పూర్తి సంపదగాని, ఆ సంపదలో నిర్దిష్ట వాటాగాని అయిన యెడల,

లేక అట్టి సంపదలో భాగమై యుండి, అట్టి శిస్తు విడిగా నిర్ధారణ చేయబడినదై నట్లు కలెక్టరుయొక్క రిజిస్టరులో వ్రాసియుంచబడినదై యుండి,

మరియు అట్టి శిస్తు శాశ్వతముగా సెటిల్ చేయబడినదైన యెడల, అట్లు చెల్లింపవలసిన శిస్తుకు పది రెట్లుండునదిగా:

(బీ) భూమి ప్రభుత్వమునకు సాలీనా శిస్తు చెల్లించుచుండు పూర్తి సంపదగాని, ఆ సంపదలో నిర్దిష్ట వాటాగాని అయి యుండి లేక అట్టి సంపదలో భాగమై, పైన చెప్పబడినట్లు వ్రాసియుంచబడినదై యుండి

అట్టి శిస్తు సెటిల్ చేయబడి యుండియు శాశ్వతముగా సెటిల్‌చేయబడనిదైన యెడల—

అట్లు చెల్లింపవలసిన శిస్తుకు ఐదు రెట్లుండునదిగ:

(సీ) భూమి అట్టి శిస్తును చెల్లించునది కానిదై యుండి, లేక అట్టి చెల్లింపులో కొంతభాగమునకు మినహాయింపు పొందినదైయుండి, లేక అట్టి శిస్తుకు బదులుగ విధించబడిన ఏదేని నియతమైన చెల్లింపు—చేయవలసినదై యుండి,

మరియు దావా పత్రము సమర్పింపబడిన తేదీకి అవ్యవహిత పూర్వము ఒక సంవత్సర కాలమందు భూమి నుండి నికర లాభములు వచ్చియుండినయెడల—

అట్టి నికర లాభములకు పదిహేను రెట్లుండునదిగ:

అయితే, అందుండి అట్టి నికర లాభములేవియు రానప్పుడు—ఇరుగు పొరుగున ఉన్న అటువంటి భూమి యొక్క విలువను బట్టి ఆ భూమి విలువను న్యాయస్థానము అంచనా వేయు మొత్తముగ:

(డీ) భూమి ప్రభుత్వమునకు శిస్తు చెల్లించవలసిన సంపదలో భాగమై యుండియు, అట్టి సంపదలో నిర్దిష్ట వాటా కానిదైయుండి పైన పేర్కొనబడినట్లు విడిగా నిర్ధారణ చేయబడినది కానిదైనయెడల— ఆ భూమియొక్క మార్కెటు విలువగ భావింపబడవలెను:

అయితే, పరిషద్యుక్తుడైన బొంబాయి గవర్నరుకు లోబడియుండు రాజ్య క్షేత్రములలో, భూమి విలువ—

బొంబాయి ప్రెసిడెన్సీని గూర్చిన వినాయింపు,

(1) భూమి, ముప్పది సంవత్సరములకు మించని కాలావధిపాటు సెటిల్‌మెంటు చేయబడినదైయుండి, నిర్ధారిత మొత్తమును పూర్తిగా ప్రభుత్వమునకు చెల్లించునదైనయెడల—సర్వే ప్రకారము నిర్ధారించిన దానికి ఐదు రెట్లకు సమానమగు మొత్తముగ:

(2) భూమి శాశ్వతముగా లేక ముప్పది సంవత్సరములకు మించు ఏదేని కాలావధిపాటు సెటిల్‌మెంటు చేయబడినదైయుండి, నిర్ధారించిన మొత్తమును పూర్తిగా ప్రభుత్వమునకు చెల్లించునదైనయెడల, సర్వే ప్రకారము నిర్ధారించిన దానికి పదిరెట్లకు సమానమగు మొత్తముగ ; మరియు

(3) సర్వే ప్రకారము సాలీనా నిర్ధారించిన మొత్తము అంతయు గాని అందు కొంత భాగముగాని మాఫీ చేయబడిన యెడల, అట్లు మాఫీ చేసినదానికి పదిరెట్లను దానికి అదనముగ ఈ వినాయింపుయొక్క పేరా (1) క్రింద గాని, సందర్భానుసారముగ పేరా (2) క్రిందగాని సంగణన చేయబడిన మొత్తముగ—భావింపబడవలెను.

విశదీకరణము.—ఈ పేరాలో ఉపయోగింపబడినట్లుగా "సంపద" అను పదమునకు భూమి సొంతదారైనను ఫార్మరైనను, రైతు అయినను ప్రభుత్వముతో విడిగా చేసికొనిన ఒప్పందమునుబట్టి శిస్తు చెల్లించవలసియున్న ఏదేని భూమి లేక అట్టి ఒప్పందము లేని సందర్భములో, విడిగా శిస్తు నిర్ధారణ చేయవలసియున్న ఏదేని భూమి అని అర్థము ;

(ఈ) విషయ—వస్తువు ఇల్లుగాని, తోటగాని అయిన యెడల, ఆ ఇల్లు, లేక తోట యొక్క మార్కెటు విలువనుబట్టి ;

ఇండ్లు, మరియు తోటల కొరకు.,

(vi) పూర్వ క్రయ హక్కును అమలు పరచుటకగు దావాలలో—ఏ భూమి, ఇల్లు, లేక తోట విషయమున ఆ హక్కు క్లెయిము చేయబడినదో ఆ భూమి, ఇల్లు, లేక తోట యొక్క (ఈ పరిచ్ఛేదపుపేరా (V)ననుసరించి సంగణన చేయబడిన) విలువను బట్టి ;

పూర్వ క్రయ హక్కును అమలు పరచుకొనుటకు.,

(vii) భూమి శిస్తు హస్తాంతరణదారు యొక్క హితము కొరకగు దావాలలో—దావా పత్రము సమర్పింపబడిన తేదీకి అవ్యవహిత పూర్వము ఒక సంవత్సర కాలమునందు అతనికి వచ్చిన నికర లాభములకు పదిహేనురెట్లు ;

భూమి శిస్తు హస్తాంతరణదారు హితము కొరకు

(viii) భూమి యొక్క లేక భూమియందలి లేదా శిసు నందుగల హితముయొక్క జప్తును త్రోసి పుచ్చుటకగు దావాలలో—ఎంత మొత్తము కొరకు ఆ భూమిగాని, హితముగాని జప్తు చేయబడినదో ఆ మొత్తమును బట్టి ;

జప్తును త్రోసి పుచ్చుటకు.,

సంగణన చేయబడవలెను:

అయితే, అట్టి మొత్తము ఆ భూమి యొక్క, లేక హితము యొక్క విలువను మించునెడల, ఆ దావా అట్టి భూమి, లేక హితము యొక్క స్వాధీనముకొరకై నదైన ఎట్లో అట్లే ఫీజు మొత్తము సంగణన చేయబడ వలెను.

(ix) తాకట్టు పెట్టబడిన ఆస్తిని తిరిగి రాబట్టుకొనుటకు తాకట్టుదారుచే వేయబడినదావాలలో

తాకట్టు విమోచన కొరకు.,

మరియు తాకట్టుదారుచే తాకట్టు పురోబంధనకై వేయబడిన లేక విక్రయషరతు పూర్వకముగా తాకట్టు పెట్టబడినయెడల, విక్రయము సంపూర్ణమగునదిగా ప్రఖ్యానించుటకై వేయబడిన దావాలలో—

పురోబంధన కొరకు.,

తాకట్టు పత్రము ద్వారా ఎంత అసలు డబ్బుకుగాను ప్రతిభూతి యొసగినట్లు అభివ్యక్తముచేయబడినదో ఆ అసలు డబ్బునుబట్టి ;

(x) నిర్దిష్ట నిర్వర్తన కొరకగు ఈ క్రింది దావాలలో—

నిర్దిష్ట నిర్వర్తన కొరకు.,

(ఏ) విక్రయ కాంట్రాక్టు విషయమున ప్రతిఫలపు మొత్తమును బట్టి:

(బీ) తాకట్టు కాంట్రాక్టు విషయమున—కరారు చేసుకొనిన ప్రతిభూతి మొత్తమునుబట్టి ;

(సీ) లీజు కాంట్రాక్టు విషయమున—జుర్మానా లేక ప్రీమియము (ఏదేనిఉన్నచో)దానియొక్కయు, లీజు గడువులో మొదటి సంవత్సరమునందు చెల్లించునట్లు కరారు చేసుకొనబడిన భాటకము(రెంటు)యొక్కయు వెరశి మొత్తమును బట్టి ;

(డి) అధినిర్ణయము విషయమున—వివాదాస్పదమై యున్న మొత్తమును లేక ఆస్తి విలువనుబట్టి;

భూస్వామికి, కౌలుదారుకు మధ్య,

(xi) భూస్వామికి, కౌలుదారుకు మధ్య జరుగు ఈ క్రింది దావాలలో అనగా—

(ఏ) కౌలుదారుచే కబోలియత్‌ను ఇప్పించుటకు,

(బీ) జిరాయితీ హక్కుగల కౌలుదారు చెల్లించవలసిన మక్తాను పెంచుటకు,

(సీ) లీజు పత్రమును భూస్వామిచే ఇప్పించుటకు,

(సీసీ) కౌలుదారునుండి (ఇందు కౌలు అంతమైన తరువాత ఆస్తిని స్వాధీనములో ఉంచుకొనియుండు కౌలుదారుచేరును) స్థిరాస్తిని తిరిగి రాబట్టుకొనుటకు,

(డి) తొలగింపు నోటీసును సవాలు చేయుటకు,

(ఈ) భూస్వామిచే కౌలుదారు స్థిరాస్తినుండి శాసన విరుద్ధముగా తొలగింపబడినప్పుడు ఆ స్థిరాస్తి ఆక్రమణను తిరిగి రాబట్టుకొనుటకు, మరియు

(ఎఫ్) మక్తా రాయితీ కొరకు,

వేయబడు దావాలో, ఏ స్థిరాస్తిని నిర్దేశించి దావా వేయబడినదో ఆ స్థిరాస్తికై దావా పత్రమును సమర్పించిన తేదీకి అవ్యవహిత పూర్వము ఒక సంవత్సర కాలమునకుగాను చెల్లించవలసిన మక్తా మొత్తమును బట్టి—సంగణన చేయబడవలెను.

నష్టపరిహారమునకు సంబంధించిన ఉత్తరువు పైవేయబడిన అపీలు జ్ఞాపన పత్రముపై ఫీజు.

8. పబ్లికు ప్రయోజనముల కొరకు భూమి అర్జన చేయుటకై తత్సమయమున అమలునందున్న ఏదేని చట్టము క్రింది నష్టపరిహారమునకు సంబంధించిన ఉత్తరువుపై వేయబడిన అపీలు జ్ఞాపన పత్రము పై ఈ చట్టముక్రింద చెల్లింపవలసిన ఫీజు మొత్తమును, అధినిర్ణీతమైన మొత్తమునకు అపీలుదారుచే క్లెయిము చేయబడిన మొత్తమునకు మధ్యగల తేడాను బట్టి సంగణన చేయవలెను.

నికర లాభములనుగాని, మార్కెటువిలువను గాని నిశ్చయించుటకు గల అధికారము.

9. 7వ పరిచ్ఛేదపు పేరా (v), (vi)లలో పేర్కొనబడినట్టి ఏదేని భూమి, ఇల్లు, లేక తోటయొక్క వార్షిక నికర లాభములు గాని, మార్కెటు విలువగాని తప్పుగా లెక్కగట్టబడినట్లు తలచుటకు న్యాయస్థానము నకు కారణము కనిపించినచో, అందులో పేర్కొనబడిన ఏదేని దావాలో చెల్లింపవలసిన ఫీజును సంగణన చేయు నిమిత్తమై ఆవశ్యకమైనట్టి స్థానిక, లేక ఇతర దర్యాప్తును జరిపి దానిపై న్యాయస్థానమునకు రిపోర్టు చేయ వలెనని సముచితమైన ఏ వ్యక్తినైనను ఆదేశించుచు న్యాయస్థానము అతనికి కమీషను జారీ చేయవచ్చును.

నికరలాభములుగాని మార్కెటు విలువగాని తప్పుగా లెక్క కట్టబడిన యెడల ప్రక్రియ.

10. (i) అట్టి ఏదేని దర్యాప్తు ఫలితముగ నికర లాభములు గాని, మార్కెటు—విలువగాని తప్పుగా లెక్కకట్టబడినట్లు న్యాయస్థానము నిశ్చయించినపుడు, హెచ్చుగా లెక్కకట్టబడినచో, అట్లు అధికముగ చెల్లింప బడిన ఫీజును న్యాయస్థానము తన వివేచనానుసారముగ వాపసు చేయవచ్చును: కాని, తక్కువగా లెక్క కట్ట బడినచో మార్కెటు విలువగాని, నికర లాభములు గాని సరిగ లెక్క కట్టబడియుండినచో ఎంత అదనపు ఫీజు చెల్లింపబడవలసి యుండెడిదో అంత అదనపు ఫీజును చెల్లించవలెనని న్యాయస్థానము వాదిని కోరవలెను.

(ii) అట్టి సందర్భములో అదనపు ఫీజు చెల్లింపబడువరకు దావాను నిలిపివేయవలెను, అట్టి అదనపు ఫీజు న్యాయస్థానము నియతము చేయునట్టి గడువులోపల చెల్లింపబడనిచో దావాను కొట్టివేయవలెను.

మధ్యకాలీన లాభముల కొరకగు లేక లెక్కలుతేల్చుటకొరకగు దావాలలో డిక్రీక్రింద ఈయబడిన మొత్తము క్లెయిము చేయబడిన మొత్తమును మించినపుడు ప్రక్రియ.

11. మధ్యకాలీన లాభముల కొరకునగు లేక స్థిరాస్తికినీ మధ్యకాలీన లాభముల కొరకునగు, లేక లెక్కలు తేల్చుట కొరకునగు దావాలలో డిక్రీ క్రింద ఈయబడిన లాభములు, లేక డబ్బు మొత్తము క్లెయిము చేయబడిన లాభము లనుగాని, కోరబడిన పరిహారమునకు వాది చేసినట్టి మదింపు మొత్తమునుగాని మించుచో, వాస్తవముగ చెల్లింప బడిన ఫీజుకును అట్లు డిక్రీ క్రింద ఈయబడిన లాభములు, లేక డబ్బు మొత్తము దావాలో చేర్చ బడియుండినచో చెల్లించవలసియుండెడి ఫీజుకును మధ్యగల తేడాను సముచితాధికారికి చెల్లించునంతవరకు డిక్రీని అమలు పరచరాదు.

మధ్యకాలీన లాభముల మొత్తము, డిక్రీని అమలు పరచుటలో తేల్చబడుటకై వదలి వేయబడినయెడల, అట్లు తేల్చబడిన లాభములు క్లెయిము చేయబడిన లాభములను మించుచో, వాస్తవముగ చెల్లింపబడిన ఫీజుకును, అట్లు తేల్చబడిన లాభముల మొత్తము దావాలో చేర్చబడి యుండినచో చెల్లించవలసియుండెడి ఫీజుకును మధ్యగల తేడాను చెల్లించునంతవరకు, డిక్రీ యొక్క తదుపరి అమలును నిలిపివేయవలెను. అట్టిఅదనపు ఫీజు న్యాయ స్థానము నియతము చేయునట్టి గడువులోపల చెల్లింపబడనిచో దావాను కొట్టివేయవలెను.

*మదింపును గూర్చిన ప్రశ్నలపై నిర్ణయము.*

12. (i) దావాపత్రము విషయమున గాని, అపీలు జ్ఞాపనపత్రము విషయమున గాని ఈ అధ్యాయము క్రింద విధింపదగిన ఏదేని ఫీజు మొత్తమును నిర్ధారణ చేయు నిమిత్తమై మదింపు చేయుటకు సంబంధించిన ప్రతి ప్రశ్నయు అట్టి దావాపత్రము, లేక సందర్భానుసారముగ జ్ఞాపనపత్రము ఏ న్యాయస్థానములో ఫైలు చేయబడినదో ఆ న్యాయస్థానముచే నిర్ణయింపబడవలసినదై యుండును, మరియు అట్టి నిర్ణయము దావా పక్షకారుల మధ్య అంతిమమైనదై యుండును.

(ii) కాని అపీలు, నిర్దేశ, లేక పునరీక్షణ న్యాయస్థాన సమక్షమునకు ఏదేని అట్టి దావా వచ్చినప్పుడెల్లను అట్టి న్యాయస్థానము సదరు ప్రశ్న శిస్తు నష్టము వాటిల్లునట్లు తప్పుగ నిర్ణయింపబడినదని తలచుచో, అది అట్టి ఫీజును చెల్లించిన పక్షకారును, ప్రశ్న సరిగ నిర్ణయింపబడి యుండినచో ఎంత అదనపు ఫీజు చెల్లించవలసి యుండెడిదో అంత అదనపు ఫీజును చెల్లించవలెనని కోరవలెను, అప్పుడు 10వ పరిచ్ఛేదపు పేరా (ii) లోని నిబంధనలు వర్తించవలెను.

*అపీలు జ్ఞాపన పత్రము పై చెల్లింపబడినఫీజును వాపసు చేయుట.*

13. సివిలు ప్రక్రియా స్మృతిలో పేర్కొనబడిన ఏవేని ఆధారములపై క్రింది న్యాయస్థానముచే త్రోసి వేయబడిన అపీలును, లేక దావా పత్రమును స్వీకరించవలెనని ఉత్తరువు చేయబడినచో, లేక క్రింది న్యాయస్థానముచే రెండవ తడవ నిర్ణయము తీసికొనబడుటకై అపీలులో అదే స్మృతి యొక్క *351వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన ఏవేని ఆధారములపై దావా క్రిందికి త్రిప్పి పంపబడినచో అపీలు జ్ఞాపనపత్రముపై చెల్లింపబడిన ఫీజు మొత్తమును పూర్తిగా కలెక్టరు నుండి వాపసు పొందుటకు అపీలుదారుకు ప్రాధికారమొసగుచు అపీలు న్యాయస్థానము అతనికి సర్టిఫికెట్టును మంజూరు చేయవలెను:

అయితే, అపీలు చేయబడినమీదట, కేసును క్రిందికి త్రిప్పిపంపిన సందర్భములో, అట్లు త్రిప్పి పంపుటకు సంబంధించిన ఉత్తరువు దావాలోని విషయవస్తువునకంతటికి వర్తించునది కానిచో, అట్లు మంజూరు చేయబడిన సర్టిఫికెట్టు, అట్టి విషయవస్తువు యొక్క ఏ భాగము, లేక భాగముల విషయమున దావా త్రిప్పి పంపబడినదో ఆభాగము, లేక భాగములపై ఆదిలో చెల్లించదగియుండెడి మొత్తమునకు మించి వాపసు పొందుటకు అపీలుదారుకు ప్రాధికారమొసగరాదు.

*తీర్పు పునర్విలోకనము కొరకగు దరఖాస్తుపై ఫీజును వాపసు చేయుట.*

14. తీర్పును పునర్విలోకనము చేయుటకైన దరఖాస్తు డిక్రీ తేదినుండి తొంబదియవ దినమున గాని ఆ తరువాత గాని సమర్పించబడిన యెడల, ఆ జాప్యము దరఖాస్తుదారు ఉపేక్షవలన జరిగినదైననే తప్ప ఆ దరాఖాస్తు అట్టి దినమునకు పూర్వమే సమర్పింపబడియుండినచో చెల్లింపవలసియుండెడి ఫీజును మించి దానిపై చెల్లింపబడినంత ఫీజును కలెక్టరు నుండి వాపసు పొందుటకు అతనికి న్యాయస్థానము తన వివేచనానుసారముగ ప్రాధికారమొసగుచు సర్టిఫికెట్టును మంజూరు చేయవచ్చును.

*పొరపాటు జరిగినదను ఆధారముపై న్యాయస్థానము తన పూర్వ నిర్ణయమును విపర్యస్తము చేయునెడల, లేక మార్చునెడల, వాపసు ఇప్పించుట.*

15. తీర్పును పునర్విలోకనము చేయుటకైన దరఖాస్తు స్వీకరింపబడిన యెడల, మరియు శాసనవిషయక, లేదా సంగతి విషయక పొరపాటు జరిగినదను ఆధారముపై పునరాకర్ణనలో న్యాయస్థానము తన పూర్వ నిర్ణయమును విపర్యస్తముచేయునెడల, లేక మార్చునెడల ఆ దరఖాస్తుపై చెల్లింపబడిన ఫీజు ఈ చట్టమునకుగల అనుసూచి–2లోని సంఖ్య 1, ఖండము (బీ), లేక ఖండము (డీ) క్రింద అట్టి న్యాయస్థానమునకు చేయబడు ఏదేని ఇతర దరఖాస్తుపై చెల్లింపవలసిన ఫీజును మించి ఉండునంతమేరకు ఆ మొత్తమును కలెక్టరునుండి వాపసు పొందుటకు అతనికి ప్రాధికారమునొసగు సర్టిఫికెట్టును న్యాయస్థానము నుండి పొందుటకు దరఖాస్తుదారుకు హక్కు ఉండును.

కాని, మొదటి న్యాయస్థాన ఆకర్ణనలో ప్రవేశపెట్టుటకు వీలున్నట్టి క్రొత్త సాక్ష్యముపై పూర్తిగా గాని, కొంతవరకుగాని విపర్యస్తమైనను, మార్పు అయినను చేయబడియుండినయెడల ఈ పరిచ్ఛేదపు పూర్వ భాగములోని దేదియు దరఖాస్తుదారుకు అట్టి సర్టిఫికెట్టును పొందుటకు హక్కు కలిగించదు.

16. [సివిలు ప్రక్రియాస్మృతి, 1908 (1908 లో 5 వది) ద్వారా రద్దు చేయబడినది.]

*పలు విషయక దావాలు.*

17. ఒక దావాలో రెండు, లేక అంతకుమించిన విభిన్న విషయములు ఉన్నయెడల, ఆ దావా పత్రముపై లేక అపీలు జ్ఞాపనపత్రముపై అట్టి ప్రతి విషయమును గురించి దావా వేరువేరుగా ఉండిన ఆ దావాలలో దావా పత్రములపైగాని, అపీలు జ్ఞాపనపత్రములపైగాని ఈ చట్టము క్రింద వెరశి మొత్తము ఎంత ఫీజు విధించవలెనో, అంత మొత్తము ఫీజును విధించవలెను.

*1908లోని 5వ చట్టము.*

ఈ పరిచ్ఛేదపు పూర్వభాగములోనిదేదియు, సివిలుప్రక్రియా స్మృతియొక్క 9వ పరిచ్ఛేదము ద్వారాఒసగబడిన అధికారమునకు భంగము కలిగించదు.

*ఫిర్యాదీలను వ్రాత మూలకముగ పరీక్షించుట.*

18. అక్రమ పరిరోధము లేక అక్రమ అవరోధమునకు సంబంధించిన అపరాధమును గూర్చిగాని,వారంటులేకుండా పోలీసు అధికారి అరెస్టు చేయదగని ఏదేని ఇతర అపరాధమును గూర్చి గాని ఒక వ్యక్తి ఫిర్యాదు చేసియుండి, ఈ చట్టము క్రింద ఫీజు విధింపబడిన అర్జీని అతడు అంతకుముందే సమర్పించనిచో ఆ వ్యక్తియొక్క ప్రథమ పరీక్ష, లేక ఒకే పరీక్ష క్రిమినలు ప్రక్రియా స్మృతి నిబంధనల క్రింద వ్రాతబద్ధము చేయబడినప్పుడు ఫిర్యాదీ ఎనిమిది అణాల ఫీజును, న్యాయస్థానము అట్టి ఫీజును మాఫీచేయుట సబబని తలచిననే తప్ప, చెల్లించవలెను.

---

*ఇపుడు చూడుడు సివిలు ప్రక్రియాస్మృతి, 1908(1908లో 5వది).మొదటి అనుసూచిలోని ఉత్తరువు XLI నియమము 23.

కొన్ని దస్తావేజుల మినహాయింపు.

19. ఈ చట్టములోనిదేదియు, ఈ క్రింది దస్తావేజులను ఏదేని ఫీజు విధింపదగినవిగా చేయదు:—

(i) దావా వేయుటకు గాని, దావా యందు ఉత్తరవాదన చేయుటకు గాని సివిలు ఉద్యోగిగా కాక సంఘ సాయుధ బలములలో దేనికైనను చెందిన వ్యక్తిచే నిష్పాదింపబడిన ముఖ్తార్‌నామా.

(ii) XXXXXX

(iii) దావాలో ప్రథమ ఆకర్ణన జరిగిన తరువాత న్యాయస్థానము కోరిన లిఖిత కథనములు.

(iv) XXXXXX

(v) ఫోర్టు సెంటుజార్జి ప్రెసిడెన్సీలోని గ్రామ మునిసిఫ్‌లచే విచారణ జరుపబడు దావాలలోని దావాపత్రములు.

(vi) అదే ప్రెసిడెన్సీలోని జిల్లా పంచాయతీల సమక్షములో వేయబడిన దావాలలోని దావాపత్రములు మరియు ఆదేశికలు.

(vii) 1816 లోని 12వ మద్రాసు రెగ్యులేషను క్రింద కలెక్టర్ల సమక్షమున వేయబడిను దావాలలోని దావాపత్రములు.

(viii) ఏ ఆస్తి గురించి వీలునామా ప్రొబేటు, వ్యవహరణాధికార పత్రములు, మరియు ఋణములు ప్రతిభూతుల విషయములో తప్ప, 1827లోని 8వ బొంబాయి రెగ్యులేషను క్రింద సర్టిఫికెటు మంజూరు చేయవలెనో, ఆ ఆస్తి విలువ వేయి రూపాయలకు మించని యెడల—అట్టి ప్రొబేటు, పత్రములు మరియు సర్టిఫికెట్టు.

(ix) భూమిశిస్తును సెటిల్‌చేయు కలెక్టరుకైనను, ఇతర అధికారికైనను, రెవిన్యూ బోర్డుకైనను. రెవెన్యూ కమిషనరుకైనను, భూమి శిస్తునుగురించి అంతిమ సెటిల్మెంటు ఖాయము కాక ముందు పెట్టుకొన బడినచో, భూమి శిస్తునిర్ధారణకుగాని, భూమియందలి హక్కులను, లేక హితములను నిశ్చయించుటకుగాని సంబంధించిన విషయములను గూర్చిన దరఖాస్తు, లేక అర్జీ.

(x ) ప్రభుత్వమునకు చెందిన నీటిని పారుదలకై సరఫరాచేయుటకు సంబంధించిన దరఖాస్తు.

(xi ) భూమిశిస్తు సెటిల్మెంటు శాశ్వతముగా జరగని భూమిని, ప్రభుత్వముతో ప్రత్యక్షముగా చేసికొనిన ఒప్పందము క్రింద కలిగియున్న వ్యక్తి, సేద్యమును విస్తృతపరచుటకైనను, భూమిని వదలుకొనుట కైనను అనుమతికొరకై భూమిశిస్తు అధికారికి సమర్పించిన దరఖాస్తు.

(xii) భూమిని వదలుకొనుటకు, లేక మక్తాను పెంచుటకు ఇచ్చు నోటీసును తామీలు చేయుటకై పెట్టుకొనిన దరఖాస్తు.

(xiii) కరస్థము చేయుటకై ఏజెంటుకు ఈయబడిన వ్రాతమూలక ప్రాధికారము.

(xiv) సాక్ష్యమునిచ్చుటకైనను, దస్తావేజును దాఖలు చేయుటకైనను, న్యాయస్థానము నందు తక్షణవే దాఖలు చేయు నిమిత్తమై చేయబడిన అఫిడవిట్టుకానిదగు ఎగ్జిబిట్‌ను దాఖలు చేయు లేక ఫైలు చేయు విషయ మునకైనను సాక్షి, లేక ఇతర వ్యక్తి హాజరుకావలెనను సమను కొరకై పెట్టుకొనబడిన (అపరాధమును గురించిన ఆరోపణను గాని, సమాచారమునుగాని కలిగియున్న అర్జీకానటువంటి) మొదటి దరఖాస్తు.

(xv) క్రిమినలు కేసులలో జామీను బాండ్లు, అభియోగమును నడుపుటకుగాని, సాక్ష్యము నిచ్చుట కుగాని ముచ్చిలకాలు మరియు స్వయముగగాని, అన్యథాగాని హాజరగుటకు ముచ్చిలకాలు.

(xvi) పరిషద్యుక్తులగు మద్రాసు మరియు బొంబాయి గవర్నర్లకు క్రమముగా లోబడియుండు రాజ్యక్షేత్రములలోని పోలీసు అధికారికైనను, గ్రామాధిపతులకైనను, గ్రామపోలీసుకైనను ఏదేని అపరాధమును గూర్చి సమర్పింపబడిన అర్జీ, పెట్టుకొనబడిన దరఖాస్తు, చేయబడిన నేరారోపణ, లేక అందజేయబడిన సమాచారము.

(xvii) ఏదేని న్యాయస్థానము యొక్క, లేక దాని అధికార్ల యొక్క నిర్బంధము, లేక అవరోధము క్రింద నున్న ఖైదీ, లేదా ఇతర వ్యక్తి పెట్టుకొనిన అర్జీ.

1860లోని 45వ చట్టము.

(xviii) (భారత శిక్షా స్మృతిలో నిర్వచింపబడిన) పబ్లికు సేవకుని యొక్క, పురపాలకాధికారియొక్క, రైల్వే కంపెనీ అధికారి, లేక సేవకుని యొక్క ఫిర్యాదు.

(xix) ప్రభుత్వ అడవులలో కలపను నరకుటకు అనుమతి కొరకైనను, అన్యథా అట్టి అడవులకు సంబంధించియైనను పెట్టుకొనిన దరఖాస్తు.

(xx) ప్రభుత్వము నుండి దరఖాస్తుదారుకు రావలసిన డబ్బు చెల్లింపు కొరకగు దరఖాస్తు.

(xxi) 1856 లోని 20వ చట్టము క్రింద చౌకీదారీ పన్ను నిర్ధారణపైగాని, ఏదేని పురపాలక పన్నుపైగాని పెట్టుకొనిన అప్పీలు అర్జీ.

(xxii) పబ్లికు ప్రయోజనములకొరకై ఆస్తిని అధ్యార్జించుటకు సంబంధించి తత్సమయమున అమలు నందున్న ఏదేని శాసనము క్రింద నష్టపరిహారము కొరకు పెట్టుకొనిన దరఖాస్తులు.

(xxiii) (చోటానాగపూరులో కొన్ని కౌలుదారీలను నిశ్చయించి, క్రమబద్ధము చేసి, రికార్డులో వ్రాసి యుంచుటకై) 1869లోని 2వ బెంగాలు చట్టము క్రింద నియమింపబడిన స్పెషల్ కమిషనరుకు సమర్పించిన అర్జీలు.

(xxiv) భారత క్రైస్తవ వివాహ చట్టము, 1872 యొక్క 45వ, 48వ పరిచ్ఛేదముల క్రింద పెట్టుకొనిన అర్జీలు. 1872 లోని 15వ చట్టము.

## అధ్యాయము 3-ఏ

### ప్రొబేటులు, వ్యవహరణాధికార పత్రములు మరియు వ్యవహరణాధికార సర్టిఫికెట్లు

19-ఏ. ఏ వ్యక్తియైనను వీలునామా ప్రొబేటు కొరకుగాని, వ్యవహరణాధికార పత్రముల కొరకు గాని దరఖాస్తు చేసినపుడు, మృత వ్యక్తి యొక్క ఆస్తిని అంచనావేయుటలో దాని విలువ ఇంతేయని తదుపరి రుజువగు విలువకుమించి అంచనావేసియుండి తత్పరిణామముగ దానిపై చెల్లించ వలసినదానికన్న అధికముగ న్యాయస్థాన ఫీజును చెల్లించియున్న యెడల, ఆస్తి యొక్క వాస్తవ విలువ నిశ్చయింపబడిన తరువాత ఆరుమాసములలోగా అట్టి వ్యక్తి ఆ ప్రొబేటునైనను, పత్రములనైనను అవి మంజూరయిన స్థానిక ప్రాంతపు ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారి వద్ద దాఖలుచేసి, న్యాయస్థాన ఫీజు అత్యధికముగ చెల్లింప బడిన యెడల పరిహారము.

మృత వ్యక్తి యొక్క ఆస్తిని గూర్చి ప్రత్యేక జాబితాను, ఆ ఆస్తి మదింపును అఫిడవిటు ద్వారా గాని, ప్రతిజ్ఞాపన ద్వారా గాని సత్యాపన చేసి అట్టి ప్రాధికారికి అందజేసినచో,

మరియు ఆ ప్రొబేటుపైగాని, పత్రములపై గాని శాసనానుసారముగా ఆవశ్యకమగునట్టి ఫీజుకంటే ఎక్కువ ఫీజు చెల్లింపబడినట్లు అట్టి ప్రాధికారికి రూఢియైనచో,
సదరు ప్రాధికారి—

(ఏ) ఆ ప్రొబేటుపైగాని, పత్రములపై గాని వేయ బడినట్టి స్టాంపు అంతకు పూర్వమే రద్దు చేయ బడనిచో ఆ స్టాంపును రద్దు చేయవచ్చును;

(బీ) దానిపై వేసిన స్టాంపుకు బదులుగా చెల్లింపవలసియుండెడి న్యాయస్థాన ఫీజును సూచించుట కొరకై మరొక స్టాంపును వేయవచ్చును; మరియు

(సీ) చెడిపోయిన స్టాంపుల విషయములో వలె, చెల్లించవలసిన—చెల్లించిన ఫీజుల మధ్యగల తేడా విషయమున తన వివేచనాను సారముగ రాయితీ ఈయ వచ్చును, లేక దానిని డబ్బు రూపమున తిరిగి చెల్లించ వచ్చును.

19-బీ. వీలునామా నిర్వాహకుడు, లేక ఆస్తి వ్యవహారకుడు, మృతుడు బాకీ పడిన ఋణములను చెల్లించి నప్పుడు వాటిని సంపద యొక్క మొత్తము నుండి లేక దాని విలువనుండి తగ్గించగా మిగిలిన మొత్తము స్థూలముగా ఆ సంపద యొక్క పూర్తి మొత్తము, లేక విలువ అయియుండినచో అట్టి సంపద విషయమున మంజూరు చేయబడిన ప్రొబేటుపైగాని, వ్యవహరణాధికార పత్రములపై గాని ఈ చట్టము క్రింద వాస్తవముగ చెల్లింపబడిన దానికంటే తక్కువ న్యాయస్థాన ఫీజు చెల్లింప బడదగియుండి యున్నట్లు అట్టి ప్రాధికారికి తృప్తికరముగా రుజువు పరచబడినప్పుడెల్లను, మృత వ్యక్తి బాకీ పడిన ఋణములు అతని సంపదనుండి చెల్లించ బడినయెడల పరిహారము.

అట్టి ప్రొబేటు, లేక వ్యవహరణాధికార పత్రముల యొక్క తేదీ తరువాత మూడు సంవత్సరముల లోగా ఆ తేడాను క్లెయిము చేసినచో, అట్టి ప్రాధికారి దానిని వాపసు చేయవచ్చును.

కాని, ఏదేని శాసనిక చర్య కారణముగ మృతుడు బాకీపడిన ఋణములు నిశ్చయింపబడి చెల్లింపబడక, లేక అతనికి రావలసినవి రాబట్టబడనివై ఋణములను తీర్చుటకు వీలు కలిగించనందున సదరు మూడు సంవత్సరముల కాలావధి లోగా నిర్వాహకుడు, లేక వ్యవహారకుడు అట్టి తేడాను వాపసు చేయవలెనని క్లెయిము చేయలేక పోయి నపుడు, క్లెయిము చేయుటకొరకై ఆ పరిస్థితుల క్రింద యుక్తమని తోచునట్టి అదనపు గడువును సదరు ప్రాధికారి అనుమతించవచ్చును.

*మంజూరులు అనేకముగా ఉన్నప్పుడు*

19–సీ. ఒక సంపదకు చెందిన యావదాస్తి విషయమున ప్రొబేటు గాని, వ్యవహరణాధికార పత్రముల గాని మంజూరు చేయబడియుండి, లేక చేయబడి, ఈ చట్టము క్రింద దానిపై విధింపదగిన పూర్తిఫీజు చెల్లింపబడి యుండినప్పుడెల్లను లేక చెల్లించినపుడెల్లను, అదే సంపదకు చెందిన ఆ యావదాస్తి విషయమునగాని, అందలి ఏదేని భాగము విషయమునగాని అటువంటి మంజూరీయే చేయబడినప్పుడు అదే చట్టము క్రింద ఫీజు ఏదియు విధింపబడరాదు.

సంపదయందలి భాగముగు ఏదేని ఆస్తి విషయమున అట్టి మంజూరీ చేసియుండి నపుడెల్లను, లేక చేసినపుడెల్లను, ఈ చట్టము క్రింద అప్పుడు వాస్తవముగ చెల్లింపబడిన ఫీజు మొత్తమును, ఆ మంజూరీకి సంబంధించిన అదే సంపదకు చెందిన అదే ఆస్తి విషయమున లేక ఆ ఆస్తి చేరియుండు ఆస్తి విషయమున అటువంటి మంజూరీయే తరువాత చేయబడినప్పుడు తగ్గించవలెను.

*న్యాయస్థాన ఫీజు క్రింద చేరనిదైనప్పటికీ ట్రస్టు ఆస్తినిగూర్చి ప్రొబేట్లు శాసనమాన్యమైనవిగా ప్రఖ్యానింపబడినవి.*

19–డీ. ఏ మృత వ్యక్తి యొక్క ఆస్తిపాస్తులను గూర్చియైనను, అతని వీలునామా విషయమున ఇంతకు పూర్వము గాని, ఇటు తరువాత గాని మంజూరు చేయబడిన ప్రొబేటు, లేక వ్యవహరణాధికార పత్రములపై న్యాయస్థాన ఫీజు ఏ సంపద విషయమున చెల్లింపబడినదో ఆ సంపద మొత్తములో లేక విలువలో ఆ మృత వ్యక్తికి పూర్ణత: లేక భాగత: ట్రస్టీగా స్వాధీనము, లేక హక్కు ఉన్న చరాస్తి లేక స్థిరాస్తి మొత్తము గాని విలువ గాని చేర్చబడకపోయినను, ఆ ప్రొబేటును లేక వ్యవహరణాధికార పత్రములను శాసనమాన్యమైనవిగా భావించవలెను. మరియు అవి ఆ మృత వ్యక్తికి పూర్ణతః, లేక భాగతః ట్రస్టీగా స్వాధీనము గల లేక హక్కు గల ఆ చరాస్తినైనను లేక స్థిరాస్తినైనను తిరిగి రాబట్టుటకు, అంతరణ చేయుటకు, లేక హస్తాంతరణ చేయుటకు అతని యొక్క నిర్వాహకులకు లేక వ్యవహారకులకు ఉపయోగపడును.

*ప్రొబేట్లు మొదలగు వాటిపై అతి తక్కువ న్యాయస్థాన ఫీజు చెల్లింపబడిన కేసు విషయమున నిబంధన.*

19–ఈ. ఏ వ్యక్తియైనను ప్రొబేటు కొరకు గాని, వ్యవహరణాధికార పత్రముల కొరకుగాని దరఖాస్తు చేసినపుడు, మృత వ్యక్తి యొక్క సంపదను అంచనా వేయుటలో దాని విలువ ఇంతేయని తదుపరి రుజువగు విలువ కంటే తక్కువ విలువగలదిగా అంచనావేసియుండి, తత్పరిణామముగా దానిపై అతి తక్కువ న్యాయస్థాన ఫీజును చెల్లించియున్న యెడల, ఆ ప్రొబేటు లేక వ్యవహరణాధికార పత్రములు మంజూరు చేయబడిన స్థానిక ప్రాంతపు ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారి అఫిడవిట్టు ద్వారా గాని, ప్రతిజ్ఞాపన ద్వారా గాని మృతవ్యక్తి యొక్క సంపద విలువ సత్యాపన చేయబడిన మీదట, అట్టి విలువ విషయమున దానిపై మొదట చెల్లించియుండవలసిన పూర్తి న్యాయస్థాన ఫీజును మరియు దానికి అదనముగా, ఆ ప్రొబేటు లేదా వ్యవహరణాధికార పత్రములు మంజూరు చేయబడిన తేదీనుండి ఒక సంవత్సరములోపల ఆ ప్రొబేటు లేదా వ్యవహరణాధికార పత్రములు దాఖలు చేయబడినచో అట్టి సరియైన న్యాయస్థాన ఫీజుకు ఐదురెట్లు శాస్తిని, లేక ఒక సంవత్సరము తరువాత దాఖలు చేయబడినచో ఇరువదిరెట్ల శాస్తిని అట్టి ప్రొబేటుపై లేదా వ్యవహరణాధికార పత్రములపై మొదట చెల్లింపబడిన న్యాయస్థాన ఫీజును తగ్గించ కుండ చెల్లించిన మీదట ఆ ప్రొబేటు గాని, వ్యవహరణాధికార పత్రములు గాని తగురీతిని స్టాంపు వేయబడునట్లు చేయవచ్చును.

అయితే, సంపద యొక్క వాస్తవ విలువ నిశ్చయింపబడి, ప్రొబేటుపై గాని, వ్యవహరణాధికార పత్రములపై గాని మొట్టమొదట అతి తక్కువ న్యాయస్థాన ఫీజు చెల్లించబడినట్లు కనుగొనబడిన తరువాత ఆరు మాసముల లోపల దరఖాస్తు పెట్టబడియుండి, అట్టి ఫీజు పొరపాటు వలనగాని, సంపద యందలి ఒకానొక భాగము మృత వ్యక్తికి చెందినట్టిదని ఆ సమయమున తెలియనందునగాని చెల్లింపబడినదనియు, కపటోద్దేశముగాని, సరియైన న్యాయస్థాన ఫీజు చెల్లించుటలో జాప్యముచేయు ఉద్దేశముగాని లేదనియు, సదరు ప్రాధికారికి రూఢియైనచో ఆ ప్రాధికారి సదరు శాస్తిని మాఫీచేసి, దానిపై మొట్టమొదట చెల్లింపబడి యుండవలసిన ఫీజుకు కొరవడిన మొత్తము మాత్రమే చెల్లింపబడిన మీదట ఆ ప్రొబేటుపైగాని, వ్యవహరణాధికార పత్రములపైగాని తగు రీతిని స్టాంపు వేయబడునట్లు చేయవచ్చును.

*ఆస్తి వ్యవహారకుడు, 19–ఈ పరిచ్ఛేదము క్రింద వ్యవహరణాధికార పత్రములపై స్టాంపు వేయబడక పూర్వమే సరియైన ప్రతిభూతి నీయవలసి యుండుట.*

19–ఎఫ్. మొట్టమొదట అతి తక్కువ న్యాయస్థాన ఫీజు చెల్లింపబడిన వ్యవహరణాధికార పత్రముల విషయములో మృత వ్యక్తి సంపద యొక్క పూర్తివిలువ అప్పుడే నిశ్చయింపబడియుండిన సందర్భములో వ్యవహరణాధికార పత్రములను మంజూరు చేసిన న్యాయస్థానమునకు, వాటిని మంజూరు చేయు సమయమున శాసనానుసారముగ ఇచ్చియుండవలసినంత ప్రతిభూతిని వ్యవహారకుడు ఇచ్చునంత వరకు, సదరు ప్రాధికారి పైన చెప్పబడినట్లు తగురీతిలో వాటిపై స్టాంపు వేయబడునట్లు చేయరాదు.

*చెల్లింపు తక్కువైనట్లు కనుగొనబడిన తరువాత ఆరుమాసములలో నిర్వాహ*

19–జీ. పొరపాటు వలన గాని, సంపద యందలి ఒకానొక భాగము మృత వ్యక్తికి చెందినట్టిదని ఆ సమయమున తెలియనందున గాని ఏదేని ప్రొబేటుపై, లేక ఏదేని వ్యవహరణాధికార పత్రములపై అతి తక్కువ న్యాయస్థాన ఫీజు చెల్లింపబడిన యెడల, ఆ పొరపాటుగాని, మృత వ్యక్తికి చెందినవని ఆ సమయమున తెలియ

నట్టి ఏవేని ఆస్తిపాస్తులుగాని కనుగొనబడిన తరువాత ఆరు మాసముల లోపల అట్టి ప్రొబేటు క్రింద గాని, వ్యవహరణాధికార పత్రముల క్రిందగాని వ్యవహరించుచున్న ఎవరేని నిర్వాహకుడు లేక వ్యవహారకుడు సదరు ప్రాధికారికి దరఖాస్తు చేసి ఆ ప్రొబేటుపైనైనను, లేక వ్యవహరణాధికార పత్రములపైనైనను మొట్టమొదట చెల్లింపవలసియుండిన న్యాయస్థాన ఫీజుకు కొరవడినట్టి న్యాయస్థాన ఫీజును చెల్లించనిచో, అతను వేయి రూపాయల మొత్తమును సరియైన న్యాయస్థాన ఫీజుకు కొరవడిన మొత్తముపై నూటికి పది రూపాయల రేటు చొప్పున అదనపు మొత్తమును సమపహరణగా చెల్లించవలసియుండును.

కులు, వెం గలగువారు ప్రొబేటులు మున్నగు వాటిపై పూర్తి న్యాయస్థాన ఫీజును చెల్లించకుండుట.

19—హెచ్. (1) ప్రొబేటుకొరకు గాని, వ్యవహరణాధికార పత్రముల కొరకుగాని ఉన్నత న్యాయస్థానమునకు కాకుండా ఏదేని ఇతర న్యాయస్థానమునకు దరఖాస్తు పెట్టుకొనబడిన యెడల, ఆ న్యాయస్థానము దరఖాస్తును గూర్చిన నోటీసును కలెక్టరుకు ఇప్పించవలెను.

ప్రొబేటు, లేక వ్యవహరణాధికార పత్రముల కొరకు పెట్టిన దరఖాస్తులను గూర్చి రెవిన్యూ ప్రాధికారులకు నోటీసు నీయవలసియుండుట మరియు ఆ మీదటి ప్రక్రియ.

(2) పైన చెప్పబడినట్టి దరఖాస్తు ఉన్నత న్యాయస్థానమునకు పెట్టుకొనబడిన యెడల, ఏ స్థానిక ప్రాంతములో ఆ ఉన్నత న్యాయస్థానము ఉన్నదో ఆ స్థానిక ప్రాంతపు ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారికి దరఖాస్తును గూర్చిన నోటీసును ఉన్నత న్యాయస్థానము ఇప్పించవలెను.

(3) మృత వ్యక్తి యొక్క ఆస్తిగాని, అందలి ఏదేని భాగముగాని ఏ కలెక్టరు రెవిన్యూ అధికారితాపరిధి యొక్క స్థానిక హద్దులలో ఉన్నదో ఆ కలెక్టరు, ప్రొబేటుకొరకుగాని, వ్యవహరణాధికార పత్రములకొరకుగాని దరఖాస్తు పెట్టబడిన కేసు యొక్క రికార్డును ఏ సమయమునందైనను తనిఖీ చేయవచ్చును, లేక తనిఖీ చేయించవచ్చును, మరియు రికార్డు నకళ్లను తీసికొనవచ్చును, లేక తీయించవచ్చును, మరియు అట్టి తనిఖీపైగాని, అన్యథాగాని మృత వ్యక్తి యొక్క ఆస్తిని అర్జీదారు తక్కువ విలువగలదిగా అంచనా వేసినాడని కలెక్టరు అభిప్రాయ పడుచో, అతడు సబబని తలచుచో, అర్జీదారును (స్వయముగ గాని, ఏజెంటుద్వారా గాని) హాజరు కమ్మనికోరి, అతడు సబబని తలచునట్టి రీతిలో ఆ విషయములో సాక్ష్యమును తీసికొని పరిశీలన జరుపవచ్చును, మరియు ఆస్తి తక్కువ విలువగలదిగా అంచనా వేయబడినట్లు అతడు ఇంకను అభిప్రాయపడుచో ఆ మదింపును సవరించ వలసినదని అర్జీదారును కోరవచ్చును.

(4) కలెక్టరుకు తృప్తికరముగా అర్జీదారు ఆ మదింపును సవరించనిచో, ప్రొబేటుకొరకు లేక వ్యవహరణాధికార పత్రములకొరకు దరఖాస్తు పెట్టబడిన న్యాయస్థానమునకు ఆ ఆస్తియొక్క వాస్తవ విలువను గూర్చి పరిశీలన జరుపవలెనని కలెక్టరు విజ్ఞప్తి చేయవచ్చును:

అయితే, అట్టి విజ్ఞప్తి ఏదియు, [1]ఇండియన్‌సక్సెషన్‌యాక్టు, 1865 యొక్క 277వ పరిచ్ఛేదము ద్వారాగాని, సందర్భానుసారముగ, [1]ప్రొబేటు అండ్ అడ్మినిస్ట్రేషన్‌యాక్టు, 1881 యొక్క 98వ పరిచ్ఛేదము ద్వారాగాని కోరబడిన జాబితా ప్రదర్శింపబడిన తేదీ నుండి ఆరు మాసములు గడచిన పిదప చేయ బడరాదు.

1865లోని 10వ చట్టము.
1881లోని 5వ చట్టము.

(5) పైన చెప్పబడినట్లు విజ్ఞప్తి చేయబడినపుడు, న్యాయస్థానము తదనుసారముగ పరిశీలనను జరిపి, లేక జరిపించి మృత వ్యక్తియొక్క ఆస్తి వాస్తవమైన విలువ ఎంతగా అంచనా వేయబడియుండవలెనో, దానికి వీలైనంత దగ్గరగా ఉండునట్లు తన నిశ్చయమును రికార్డులో వ్రాసి యుంచవలెను. కలెక్టరు ఆ పరిశీలనకు పక్షకారు అయినట్లు భావింపబడవలెను.

(6) అట్టి ఏ పరిశీలన నిమిత్తమైనను న్యాయస్థానముగాని, పరిశీలన జరుపుటకై న్యాయస్థానముచే ప్రాధికారమొసగబడిన వ్యక్తిగాని ప్రొబేటు కొరకైనను, వ్యవహరణాధికార పత్రములకొరకైనను అర్జీ పెట్టిన వ్యక్తిని (స్వయముగగాని, కమీషనుద్వారాగాని) ప్రమాణము చేయించి, పరీక్ష చేసి ఆస్తి యొక్క వాస్తవ విలువను రుజువు పరచుటకై తేబడిన అదనపు సాక్ష్యమును తీసికొనవచ్చును. పైన చెప్పబడినట్లు పరిశీలన జరుపుటకై ప్రాధికార మొసగబడిన వ్యక్తి తాను తీసికొనిన సాక్ష్యమును న్యాయస్థానమునకు పంపి పరిశీలన ఫలితమును గూర్చి నివేదికను సమర్పించవలెను. అట్టి నివేదికయు, అట్లు తీసికొనిన సాక్ష్యము ఆ చర్యలోని సాక్ష్యమగును. న్యాయస్థానమునకు ఆ నివేదిక తప్పుగా ఉన్నదని రూఢియైననే తప్ప, తదనుసారముగ అది తన నిశ్చయమును రికార్డులో వ్రాసియుంచవచ్చును.

---

[1]. ఇప్పుడు భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925 లోని 39వ చట్టమును) చూడుడు.

(7) ఉప-పరిచ్ఛేదము (5) క్రింద రికార్డులో వ్రాసియుంచబడిన న్యాయస్థానపు నిశ్చయము అంతిమమైనదగును. కాని 19-ఈ పరిచ్ఛేదము క్రింద ఏ దరఖాస్తునైనను ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారి గ్రహించి పరిష్కరించుటకు అడ్డంకి కాదు.

(8) ఉపపరిచ్ఛేదము (3) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగించుటలో కలెక్టర్లకు మార్గదర్శకముగ ఉండుటకై రాజ్య ప్రభుత్వము నియమావళిని చేయవచ్చును.

ప్రొబేటుల మరియు వ్యవహరణాధికార పత్రముల విషయమున న్యాయస్థాన ఫీజు చెల్లింపు.

19—ఐ. (1) ప్రొబేటు యొక్క, లేక వ్యవహరణాధికార పత్రముల యొక్క మంజూరుకై పెట్టుకొనిన దరఖాస్తుపై అర్జీదారు మూడవ అనుసూచిలో పొందుపరచబడిన ప్రరూపములో ఆస్తి యొక్క మదింపును న్యాయస్థానమునందు దాఖలు చేయువరకును, అట్టి మదింపుపై, మొదటి అనుసూచి యొక్క సంఖ్య 11లో పేర్కొనబడిన ఫీజు చెల్లింపబడినట్లు న్యాయస్థానమునకు రూఢియగునంత వరకును, అట్టి మంజూరుకై ఆ అర్జీదారుకు హక్కు కలిగించు ఉత్తరువేదియు చేయబడరాదు.

(2) 19—హెచ్ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (4) క్రింద కలెక్టరు చేసిన ఏదేని విజ్ఞప్తి కారణముగ ప్రొబేటు యొక్క లేక వ్యవహరణాధికార పత్రముల యొక్క మంజూరులో జాప్యము కలిగించరాదు.

శాస్తులు మొదలగు వాటిని రాబట్టుట.

19—జే. (1) 19—హెచ్ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదము (6) క్రింద జరుపబడిన ఏదేని పరిశీలనపై అదనముగ చెల్లింపబడవలసినట్లు కనుగొనబడిన ఏదేని ఫీజును, 19—జీ పరిచ్ఛేదము క్రింద ఏదేని శాస్తిని లేక సమపహరణమును ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారి యొక్క సర్టిఫికెటుపై, కలెక్టరు అది రెవిన్యూ బకాయి అయియుండిన ఎట్లో అట్లే నిర్వాహకుని నుండిగాని, వ్యవహారకుని నుండిగాని రాబట్టవచ్చును.

(2) ముఖ్య రెవిన్యూ నియంత్రణ ప్రాధికారి, పైన చెప్పబడినట్టి ఏదేని శాస్తి, లేక సమపహరణ మొత్తమునుగాని, అందలి ఏదేని భాగమునుగాని, 19—ఈ పరిచ్ఛేదము క్రింది ఏదేని శాస్తియందలి ఏదేని భాగమునుగాని చెల్లించవలసియుండెడి న్యాయస్థాన ఫీజును మించి 19-ఈ పరిచ్ఛేదము క్రింది ఏదేని న్యాయస్థాన ఫీజునుగాని, మాఫీ చేయవచ్చును.

ప్రొబేట్లకు గాని, వ్యవహరణాధికార పత్రములకుగాని 6వ మరియు 28వ పరిచ్ఛేదములు వర్తించకుండుట.

19—కే. 6వ పరిచ్ఛేదము నందుగాని, 28వ పరిచ్ఛేదమునందుగాని ఉన్నదేదియు ప్రొబేట్లకైనను, వ్యవహరణాధికార పత్రములకైనను వర్తించదు.

## అధ్యాయము—4

### ఆదేశిక ఫీజులు

ఆదేశికల ఖర్చులను గూర్చిన నియమావళి.

20. ఉన్నత న్యాయస్థానము వీలైనంత త్వరగా ఈ క్రింది విషయములను గూర్చి, అనగా—

(i) అట్టి న్యాయస్థానముచే తన అపీలు అధికారితలోను, అట్టి అధికారితాపరిధి యొక్క స్థానిక హద్దులలో స్థాపింపబడినట్టి ఇతర సివిలు, మరియు రెవిన్యూ న్యాయస్థానములచేతను జారీచేయబడిన ఆదేశికలను తామీలు చేయుట కొరకును, అమలు పరచుటకొరకును విధించదగు ఫీజులను గూర్చి ;

(ii) అట్టి హద్దుల లోపల స్థాపింపబడిన క్రిమినలు న్యాయస్థానములచే, పోలీసు అధికారులు వారంటు లేకుండ అరెస్టు చేయదగు అపరాధములు కానట్టి ఇతర అపరాధముల విషయములో జారీచేయబడిన ఆదేశికలను తామీలు చేయుట కొరకును, అమలు పరచుటకొరకును విధించదగు ఫీజులను గూర్చి ; మరియు

(iii) ఆదేశికల తామీలు విషయమునగాని, వాటిని అమలు పరచు విషయమునగాని న్యాయస్థానపు అనుమతితో నియోగింపబడిన ప్యూనుల మరియు ఇతర వ్యక్తులందరి ప్రతిమూల్యమును గూర్చి ;

నియమావళిని చేయవలెను.

ఉన్నత న్యాయస్థానము, అట్లు చేయబడిన నియమావళిని ఆయా సమయములందు మార్చవచ్చును, మరియు వాటికి చేర్పులను చేయవచ్చును.

అట్టి నియమావళిని, మార్పులు, చేర్పులు అన్నింటిని రాజ్య ప్రభుత్వము ఖాయపరచిన పిమ్మట, రాజపత్రములో ప్రచురించవలెను, ఆ మీదట అవి శాసనమువలె అమలు కలిగి యుండును.

నియమావళిని ఖాయపరచి ప్రచురించుట.

అట్టి నియమావళిని ఆవిధముగా చేసి ప్రచురించునంతవరకు, ఆదేశికలను తామీలు చేయుట కొరకును, అమలు పరచుటకొరకును ప్రస్తుతము విధింపదగు ఫీజుల విధింపు కొనసాగుచు, ఈ చట్టము క్రింద విధింపబడదగు ఫీజులుగ భావింపబడవలెను.

21. అట్టి తామీలుకొరకును, అమలు పరచుట కొరకును విధించదగిన ఫీజులను చూపు పట్టికను ఆంగ్లభాషలోను, దేశీయ భాషలోను ప్రతి న్యాయస్థానమున స్పష్టముగ కనిపించు భాగములో ప్రదర్శింపవలెను.

ఆదేశిక ఫీజుల పట్టికలు.

22. ఉన్నత న్యాయస్థానముచే చేయబడి రాజ్య ప్రభుత్వముచే ఆమోదింపబడవలసిన నియమావళికి లోబడి——

జిల్లా మరియు అధీనస్థ న్యాయస్థానములలోని ప్యూనుల సంఖ్య.

ప్రతి జిల్లా న్యాయాధీశుడు, జిల్లాలోని ప్రతి మేజిస్ట్రేటు, తన న్యాయస్థానము నుండియు, దానికి అధీనస్థమైన న్యాయస్థానములలో ప్రతిదాని నుండియు జారీచేయబడు ఆదేశికల తామీలు కొరకును, వాటిని అమలుపరచుట కొరకును నియోగించవలసిన ప్యూనుల సంఖ్యను నియతము చేయవలెను, మరియు ఆయా సమయము లందు ఆ సంఖ్యను మార్చవచ్చును.

మరియు ఈ పరిచ్ఛేదము నిమిత్తమై, (ఉన్నత న్యాయస్థానముల సాధారణ ఆరంభిక సివిలు అధికారితా పరిధియొక్క స్థానిక హద్దులకు వెలుపలి లఘు వ్యాజ్య న్యాయ స్థానములకు సంబంధించిన శాసనమును ఏకీకరించి సవరించుటకైన) 1865లోని 11వ చట్టము క్రింద స్థాపింపబడిన ప్రతి లఘు వ్యాజ్య న్యాయస్థానము జిల్లా న్యాయాధీశుని న్యాయస్థానమునకు అధీనస్థమైనదిగ భావించబడవలెను.

ముఫసిల్ లఘువ్యాజ్య న్యాయస్థానములలోని ప్యూనుల సంఖ్య.

23. ముఖ్య రెవెన్యూ నియంత్రణ ప్రాధికారిచే రూపొందింపబడి, రాజ్య ప్రభుత్వముచే ఆమోదింపబడ వలసియుండు నియమావళికి లోబడి, జిల్లా కలెక్టరు యొక్క కృత్యములను నిర్వర్తించుచుండు ప్రతి అధికారియు, తన న్యాయస్థానము నుండిగాని, తనకు అధీనస్థమైన న్యాయస్థానముల నుండిగాని, జారీ చేయబడు ఆదేశికల తామీలు కొరకును, వాటిని అమలు పరచుట కొరకును నియోగించ వలసిన ప్యూనుల సంఖ్యను నియతము చేయవలెను, మరియు ఆయా సమయములందు ఆ సంఖ్యను మార్చవచ్చును.

రెవిన్యూ న్యాయస్థానములలోని ప్యూనుల సంఖ్య.

24. రద్దు మరియు సవరణ చట్టము, 1891 (1891 లో 12 వది) ద్వారా రద్దుచేయబడినది.

## అధ్యాయము-5

### ఫీజు విధింపు పద్ధతిని గురించి

25. 3వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన, లేక ఈ చట్టము క్రింద విధింపదగిన సమస్త ఫీజులను స్టాంపుల ద్వారా వసూలు చేయవలెను.

ఫీజులను స్టాంపుల ద్వారా వసూలు చేయుట.

26. సముచిత ప్రభుత్వము రాజ పత్రములో అధిసూచన ద్వారా ఆయా సమయములందు ఆదేశించునట్లు, ఈ చట్టము క్రింద విధింపదగు ఏవేని ఫీజులను సూచించుటకై ఉపయోగింపబడు స్టాంపులు నిముద్రితమైనవిగ గాని, అంటించవలసినవిగ గాని, భాగత: నిముద్రితమైనవిగ, భాగత: అంటించవలసినవిగగాని ఉండవలెను.

స్టాంపులు నిముద్రితమైనవిగ గాని, అంటించవలసినవిగ గాని ఉండవలసి యుండుట.

27. సముచిత ప్రభుత్వము——

స్టాంపుల సరఫరా, సంఖ్య, నవీకరణ మరియు లెక్కలను వ్రాసి ఉంచుట కొరకగు నియమావళి.

(ఏ) ఈ చట్టము క్రింద ఉపయోగించ వలసిన స్టాంపుల సరఫరాను,

(బీ) ఈ చట్టము క్రింద విధింపదగిన ఏదేని ఫీజును సూచించుటకై ఉపయోగించవలసిన స్టాంపుల సంఖ్యను,

(సీ) పాడైపోయిన, లేక చెడిపోయిన స్టాంపుల నవీకరణను,

(డీ) ఈ చట్టము క్రింద ఉపయోగింపబడిన స్టాంపులన్నింటి లెక్కలను వ్రాసి ఉంచుటను,

క్రమబద్ధము చేయుచు ఆయా సమయములందు నియమావళిని చేయవచ్చును;

అయితే, 3వ పరిచ్ఛేదము క్రింద ఉన్నత న్యాయస్థానములో ఉపయోగింపబడిన స్టాంపుల విషయములో అట్టి నియమావళిని ఆ న్యాయస్థాన ముఖ్య న్యాయమూర్తి యొక్క సమ్మతితో చేయవలెను.

అట్టి నియమములన్నిటిని రాజ పత్రములో ప్రచురించవలెను. ఆ మీదట అవి శాసనమువలె అమలు కలిగియుండును.

ఏమరుపాటువలనస్వీకరింపబడిన దస్తావేజులకు స్టాంపువేయుట.

28. ఈ చట్టము క్రింద స్టాంపు వేయబడవలసియుండు దస్తావేజు ఏదియు దానికి సరియైన స్టాంపు వేయబడిననే తప్ప మరియు వేయబడునంతవరకు శాసన మాన్యత కలిగియుండదు.

కాని, అట్టి దస్తావేజు ఏదైనను సరియైన స్టాంపు వేయబడకుండ ఏ న్యాయస్థానమునందైనను, లేక కార్యాలయమునందైనను పొరపాటువలనగాని, ఏమరుపాటు వలనగాని స్వీకరింపబడినచో, ఫైలు చేయబడినచో లేక ఉపయోగింపబడినచో అధ్యక్షత వహించిన న్యాయాధీశుడు లేక సందర్భానుసారముగ కార్యాలయ అధిపతి, లేక ఉన్నత న్యాయస్థానము విషయములో, అట్టి న్యాయస్థానపు ఎవరేని న్యాయాధీశుడు తాను సబబని తలచినచో, అట్టి దస్తావేజుకు తాను ఆదేశించునట్లు స్టాంపు వేయవలెనని ఉత్తరువు చేయవచ్చును, మరియు అట్టి దస్తావేజుకు తదనుసారముగ స్టాంపువేయబడిన మీదట, అదియు దానికి సంబంధించిన ప్రతి చర్యయు, అది ప్రప్రథమముననే సరియైన స్టాంపు వేయబడియుండిన ఎట్లో అట్లే శాసన మాన్యతకలదై యుండును.

సవరించబడిన దస్తావేజు.

29. అట్టి ఏ దస్తావేజునైనను కేవలము అందలి పొరపాటును సరిదిద్ది, పక్షకారుల అసలు ఉద్దేశమున కనుగుణముగ నుండునట్లు సవరణ చేసిన యెడల క్రొత్త స్టాంపును విధింప నవసరములేదు.

స్టాంపును రద్దు చేయుట.

30. ఈ చట్టము క్రింద స్టాంపు వేయ వలసియుండు దస్తావేజు ఏదియు, ఆ స్టాంపు రద్దు చేయబడునంతవరకు ఏదేని న్యాయస్థానము నందలి, లేక కార్యాలయమునందలి ఏ చర్యలోనైనను ఫైలు చేయబడరాదు లేక ఆ దస్తావేజుపై చర్య తీసుకొనబడరాదు.

న్యాయస్థానముగాని, కార్యాలయ అధిపతిగాని ఆయా సమయములందు నియమించునట్టి అధికారి, అట్టి దస్తావేజును దేనినైనను స్వీకరించిన మీదట, వెనువెంటనే ఆ స్టాంపుపై పేర్కొనబడిన విలువ చెరగకుండా, ముద్రితచిత్రపు శీర్షభాగమును పంచ్ చేయుటద్వారా ఆ స్టాంపును రద్దు చేయవలెను, మరియు పంచ్ చేయుట ద్వారా తొలగింపబడిన భాగమును కాల్చివేయవలెను, లేక ఇతర విధముగా నాశము చేయవలెను.

## అధ్యాయము—6

### వివిధ విషయములు

31. 1923 లోని 18వ చట్టము యొక్క 163వ పరిచ్ఛేదము ద్వారా రద్దు చేయబడినది.

32. 1891 లోని 12వ చట్టము ద్వారా రద్దు చేయబడినది. (1859 లోని 8వ చట్టము యొక్కయు, 1869 లోని 9వ చట్టము యొక్కయు సవరణ.)

క్రిమినలు కేసులలో సరియైన ఫీజు చెల్లింపబడని దస్తావేజులను స్వీకరించుట.

33. సరియైన ఫీజు చెల్లింపబడని ఒక దస్తావేజును క్రిమినలు న్యాయస్థానమునందు ఫైలు చేయుట లేక దానికి ఎగ్జిబిటుగా గుర్తువేయుట న్యాయము విఫలముకాకుండుటకు ఆవశ్యకమని అధ్యక్షత వహించు న్యాయాధీశుడు అభిప్రాయపడినప్పుడెల్లను 4వ పరిచ్ఛేదములోగాని 6వ పరిచ్ఛేదములోగాని ఉన్నదేదియు అట్లు ఫైలుచేయుటను లేక ఎగ్జిబిటుగాగుర్తు వేయుటను నిషేధించునదిగ భావింపబడదు.

స్టాంపుల విక్రయము.

34. (1) సముచిత ప్రభుత్వము, ఈ చట్టము క్రింద ఉపయోగింపబడవలసిన స్టాంపుల విక్రయమును, అట్టి విక్రయము ఎవరిచే మాత్రమే నిర్వహింపబడవలెనో ఆ వ్యక్తులను, మరియు అట్టి వ్యక్తుల కర్తవ్యములను, ప్రతిమూల్యమును క్రమబద్ధముచేయుటకై ఆయాసమయములందు నియమావళిని చేయవచ్చును.

(2) అట్టి నియమములన్నిటిని రాజ పత్రములో ప్రచురించవలెను, ఆ మీదట అవి శాసనమువలె అమలుకలిగియుండును.

(3) స్టాంపుల విక్రయమునకై నియమించబడియుండి, ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ఏ నియమమునైనను పాటించని వ్యక్తి ఎవరైనను, మరియు అట్లు నియమింపబడకయే ఏదేని స్టాంపును విక్రయించు, లేక విక్రయింపజూపు వ్యక్తి ఎవరైనను ఆరుమాసముల దాక ఉండగల కాలావధిపాటు కారావాసముతోనైనను, ఐదు వందల రూపాయలదాక ఉండగల జుర్మానాతోనైనను, ఈ రెండింటితోనైనను శిక్షింపబడును.

35. సముచిత ప్రభుత్వము, తన పరిపాలన క్రిందగల మొత్తము రాజ్యక్షేత్రములలోగాని, అందలి ఏదేని భాగములోగాని ఈ చట్టమునకు అనుబంధముగా ఉన్న ఒకటవ మరియు రెండవ అనుసూచీలలో పేర్కొనబడిన ఫీజులను మొత్తముగానైనను, కొంతభాగముగానైనను రాజపత్రములో అధిసూచనద్వారా ఆయాసమయములందు తగ్గించ వచ్చును, లేక మాఫీ చేయవచ్చును, ఫీజు తగ్గించుటకు, లేక మాఫీ చేయుటకు అధికారము.

మరియు అదే రీతిగా అట్టి ఉత్తరువును రద్దు,లేక మార్పుచేయ వచ్చును.

36. ఈ చట్టపు అధ్యాయము 2 మరియు అధ్యాయము—5 లలోనిదేదియు ఫోర్టు విలియమ్ వద్దగల ఉన్నత న్యాయస్థానపు అక్కౌంటెంటు జనరలుకు చెల్లింపవలసిన కమీషనుకుగాని, ఉన్నత న్యాయస్థానపు ఏ అధికారియైనను నియతమైన జీతమునకు అదనముగ స్వీకరించుటకు అనుమతింపబడిన ఫీజులకుగాని వర్తించదు. ఉన్నత న్యాయస్థానములోని కొందరు అధికారులకు ఫీజుల వ్యాప్తి.

## అనుసూచి—1

### విలువనుబట్టి ఫీజులు

| సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|
| 1. 3వ పరిచ్ఛేదములో పేర్కొనిన న్యాయస్థానములు తప్ప, ఏదేని సివిలు, లేక రెవిన్యూ న్యాయస్థానమునకు సమర్పింపబడిన దావా పత్రము, ముజరా కోరుచు లేక ఎదురు క్లెయిము చేయుచు లిఖిత కథనము లేక (ఈ చట్టములో వేరు విధముగ నిబంధనలు చేయబడని) అపీలు జ్ఞాపన పత్రము లేక అడ్డు—ఆక్షేపణ జ్ఞాపన పత్రము. | వివాదగ్రస్తమైయున్న విషయ వస్తువు యొక్క మొత్తము గాని, విలువ గాని ఐదు రూపాయలకు మించనప్పుడు. | ఆరు అణాలు. |
| | అట్టి మొత్తము గాని, విలువ గాని ఐదు రూపాయలకు మించినప్పుడు, ఐదు రూపాయలకు మించిన ప్రతి ఐదు రూపాయలకు లేక అందలి భాగమునకు వంద రూపాయల మేరకు. | ఆరు అణాలు. |
| | అట్టి మొత్తము, లేక విలువ వంద రూపాయలకు మించినప్పుడు, వందరూపాయలకు మించిన ప్రతి పదిరూపాయలకు, లేక అందలి భాగమునకు వేయి రూపాయల మేరకు. | పన్నెండు అణాలు. |
| | అట్టి మొత్తము, లేక విలువ వేయిరూపాయలకు మించినప్పుడు, వేయి రూపాయలకు మించిన ప్రతి వందరూపాయలకు, లేక అందలి భాగమునకు ఐదువేల రూపాయల మేరకు. | ఐదు రూపాయలు. |
| | అట్టి మొత్తము లేక విలువ ఐదు వేల రూపాయలకు మించినప్పుడు, ఐదువేల రూపాయలకు మించిన ప్రతి రెండు వందల యేబది రూపాయలకు లేక అందలి భాగమునకు పదివేల రూపాయల మేరకు. | పది రూపాయలు. |
| | అట్టి మొత్తము, లేక విలువ పదివేల రూపాయలకు మించినప్పుడు, పదివేల రూపాయలకు మించిన ప్రతి ఐదు వందల రూపాయలకు లేక అందలి భాగమునకు ఇరువది వేల రూపాయల మేరకు. | పదిహేను రూపాయలు. |

| | సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|---|
| | | అట్టి మొత్తము, లేక విలువ ఇరువది వేల రూపాయలకు మించినప్పుడు, ఇరువది వేల రూపాయలకు మించిన ప్రతి వేయి రూపాయలకు, లేక అందలి భాగమునకు ముప్పది వేల రూపాయల మేరకు. | ఇరువది రూపాయలు. |
| | | అట్టి మొత్తము, లేక విలువ ముప్పదివేల రూపాయలకు మించినప్పుడు, ముప్పది వేల రూపాయలకు మించిన ప్రతి రెండు వేల రూపాయలకు, లేక అందలి భాగమునకు యేబది వేల రూపాయల మేరకు. | ఇరువది రూపాయలు. |
| | | అట్టి మొత్తము, లేక విలువ యేబదివేల రూపాయలకు మించినప్పుడు, యేబదివేల రూపాయలకు మించిన ప్రతి ఐదువేల రూపాయలకు, లేక అందలి భాగమునకు. | ఇరువది ఐదు రూపాయలు. |
| | | అయితే, దావా పత్రముపై గాని, అపీలు జ్ఞాపన పత్రము పై గాని విధింపదగిన గరిష్ఠ ఫీజు మూడు వేల రూపాయలుండును. | |
| | 2. నిర్దిష్ట పరిహార చట్టము, 1877 యొక్క 9వ పరిచ్ఛేదము క్రింద స్వాధీనము కొరకగు దావాలోని దావా పత్రము. | ... | పై పరిమితి శ్రేణిలో విహితపరచ బడిన మొత్తములో సగభాగపు ఫీజు. |
| 1871లోని 8వ చట్టము. | 3. భారత రిజిస్ట్రీకరణ చట్టము, 1871 ద్వారా రద్దు చేయబడినది. | | |
| | 4. డిక్రీ ఈయబడిన తేదీ నుండి తొంబదియవ దినమున గాని, ఆ తరువాత గాని సమర్పింపబడినదగుచో, తీర్పు యొక్క పునర్విలోకనము కొరకగు దరఖాస్తు. | | దావా పత్రముపై గాని, అపీలు జ్ఞాపన పత్రము పై గాని విధింపదగిన ఫీజు. |
| | 5. డిక్రీ ఈయబడిన తేదీ నుండి తొంబదియవ దినమునకు పూర్వము సమర్పింపబడినదగుచో, తీర్పు యొక్క పునర్విలోకనము కొరకగు దరఖాస్తు. | ... | దావా పత్రముపై గాని, అపీలు జ్ఞాపన పత్రము పై గాని విధింపదగిన ఫీజులో సగ భాగము. |

| సంఖ్య | | సరియైన ఫీజు | |
|---|---|---|---|
| 6. డిక్రీ కానిదగు, లేక డిక్రీ వలె అమలు లేనిదగు తీర్పు లేక ఉత్తరువునకు నకలు లేక అనువాదము. | అట్టి తీర్పు, లేక ఉత్తరువు ఉన్నత న్యాయస్థానము కానిదగు ఏదేని సివిలు న్యాయస్థానముచేగాని, ఏదేని రెవిన్యూ న్యాయస్థానము, లేక కార్యాలయములో అధ్యక్షత వహించిన అధికారిచే గాని, ఎవరేని ఇతర న్యాయిక, లేదా కార్యపాలక ప్రాధికారిచేగాని ఈయబడినదైనప్పుడు— | | |
| | (ఏ) విషయవస్తువు యొక్క మొత్తము, లేక విలువ యేబది లేక అంతకు తక్కువ రూపాయల దైనప్పుడు— | నాలుగు అణాలు. | |
| | (బీ) అట్టి మొత్తము, లేక విలువ యేబది రూపాయలకు మించినప్పుడు. | ఎనిమిది అణాలు. | |
| | అట్టి తీర్పు, లేక ఉత్తరువు ఉన్నత న్యాయస్థానముచే ఈయబడినదైనప్పుడు. | ఒక్క రూపాయి. | |
| 7. డిక్రీయొక్క, లేక డిక్రీవలె అమలు కలిగి యుండు ఉత్తరువు యొక్క నకలు. | అట్టి డిక్రీ, లేక ఉత్తరువు ఉన్నత న్యాయస్థానము కానిదగు ఏదేని సివిలు న్యాయస్థానముచేగాని, ఏదేని రెవిన్యూ న్యాయస్థానముచేగాని ఈయబడినదైనప్పుడు— | | |
| | (ఏ) అట్టి డిక్రీ, లేక ఉత్తరువు ఏదావాలో ఈయబడినదో ఆ దావా విషయ వస్తువు యొక్క మొత్తము లేక విలువ యేబది, లేక అంతకు తక్కువ రూపాయల దైనప్పుడు. | ఎనిమిది అణాలు. | |
| | (బీ) అట్టి మొత్తము, లేక విలువ యేబది రూపాయలకు మించినప్పుడు. | ఒక్క రూపాయి. | |
| | అట్టి డిక్రీ, లేక ఉత్తరువు ఉన్నత న్యాయస్థానముచే ఈయబడినదైనప్పుడు. | నాలుగు రూపాయలు. | |
| 8. భారత స్టాంపు చట్టము, 1879 క్రింద స్టాంపు సుంకమునకు గురియగు ఏదేని దస్తావేజు యొక్క అసలు ప్రతిని దావా, లేక చర్యయొక్క ఏ పక్షకారైనను వాపసు తీసుకొనిదాని స్థానములో దానినకలును ఉంచినపుడు అట్టి నకలు. | (ఏ) అసలుప్రతిపై విధింపదగిన స్టాంపు సుంకము ఎనిమిది అణాలకు మించనప్పుడు. | అసలు ప్రతిపై విధింపదగిన సుంకపు మొత్తము. | 1879లోని 1వ చట్టము. |
| | (బీ) ఏదేని ఇతర కేసులో | ఎనిమిది అణాలు. | |

| సంఖ్య | | సరియైన ఫీజు |
| --- | --- | --- |
| 9. ఈ చట్టము ద్వారా వేరువిధముగ నిబంధనలు చేయ బడని ఏదేని రెవిన్యూ, లేక న్యాయిక చర్య యొక్క లేక ఉత్తరువు యొక్క నకలు, లేక ఏదేని సివిలు లేదా క్రిమినలు, లేదా రెవిన్యూ న్యాయ స్థానము నుండి లేక కార్యాలయము నుండి గాని, ఒక డివిజను యొక్క కార్య పాలక పరిపాలనా బాధ్యత అప్పగింపబడిన ఎవరేని ముఖ్యాధికారి యొక్క కార్యా లయము నుండిగాని తీసికొన బడిన ఏదేని లెక్క, కథనము, రిపోర్టు, లేక అటువంటి దాని యొక్క నకలు. | ప్రతి మూడు వందల అరువది పదములకు, లేక మూడు వందల అరువది పదముల యందలి భాగము నకు. | ఎనిమిది అణాలు. |
| 10. సంరక్షకులు మరియు సంరక్షితుల చట్టము, 1890 (1890 లోని 8వ చట్టము) ద్వారా రద్దు చేయబడినది. | ... | |
| 11. వీలునామా ప్రొబేటు, లేక వీలునామా అనుబంధపరచ బడిన, లేదా అనుబంధపరచ బడని వ్యవహారణాధికార పత్ర ములు. | ప్రొబేటుగాని, వ్యవహారణాధికార పత్రములు గాని మంజూరు చేయబడిన ఆస్తి యొక్క మొత్తము, లేక విలువ వేయిరూపాయలకు మించినదై, పది వేల రూపా యలకు మించనిదైనప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై రెండుశాతము. |
| | అట్టి మొత్తము, లేక విలువ పదివేల రూపాయలకు మించినదై, యేబదివేల రూపాయలకు మించనిదై నప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై రెండున్నర శాతము. |
| | అట్టి మొత్తము, లేక విలువ యేబదివేల రూపాయలకు మించినదైనప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై మూడు శాతము. |
| 1889 లో 7వ చట్టము. | అయితే, ఒక సంపదలో చేర్చబడిన ఏదేని ఆస్తి విషయమున సక్సెషను సర్టిఫికెటు యాక్టు, 1889 క్రింద గాని, 1827 లోని బొంబాయి స్మృతి యొక్క 8వ రెగ్యులేషను క్రిందగాని సర్టిఫికెటు మంజూరు చేయబడిన పిమ్మట అదే సంపద విషయ మున ప్రొబేటు గాని, వ్యవహారణాధికార పత్రములుగాని మంజూరు చేయబడినప్పుడు, కడపటి మంజూరు విషయ మున చెల్లింపదగిన ఫీజు నుండి పూర్వపు మంజూరు విషయమున చెల్లింపబడిన ఫీజును తగ్గించవలెను. | |

| సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|
| 12. సక్సెషను సర్టిఫికెటు యాక్టు, 1889 క్రింది సర్టిఫికెటు. | ఏ కేసులోనైనను – | 1889 లోని 7వ చట్టపు 8వ పరిచ్ఛేదము క్రింది సర్టిఫికెటులో నిర్దిష్ట పరచబడిన ఏదేని ఋణము, లేక ప్రతిభూతి యొక్క మొత్తము, లేక విలువపై రెండు శాతము మరియు ఆ చట్టపు 10వ పరిచ్ఛేదము క్రింద ఆ సర్టిఫికెటు ఏ ఋణమునకు లేక ప్రతిభూతికి విస్తరింప జేయబడినదో ఆ ఋణము లేక ప్రతిభూతి యొక్క మొత్తము, లేక విలువపై మూడు శాతము.<br><br>గమనిక :–(1) ఋణపు మొత్తము, ఆ ఋణము సర్టిఫికెటులో చేర్చ బడవలెనని ఏ తేదీన దరఖాస్తు చేయబడినదో ఆ తేదీన అట్టి మొత్తము నిశ్చయింపబడ గలుగు నంత మేరకు వడ్డీతో కూడియుండు మొత్తమై యుండును.<br><br>(2) సర్టిఫికెటులో నిర్దిష్టమైన ప్రతిభూతి విషయమున ఏదేని అధికారము చట్టము క్రింద ఒసగబడి యున్నను, లేకున్నను, మరియు అట్టి అధికారము అట్లు ఒసగబడియున్నయెడల, ఆ అధికారము ప్రతి–భూతిపై వడ్డీనిగాని, లాభాంశములను గాని స్వీకరించుటకైన దైనను, ప్రతిభూతిని పరక్రామ్యము గాని, అంతరణగాని చేయుటకైనదైనను, లేక రెండింటి నిమిత్త మైనదైనను, ఆ ప్రతి భూతి యొక్క విలువ, |

| | సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|---|
| | | | అట్టి విలువ నిశ్చయించగలుగునంతమేరకు ప్రతిభూతిని సర్టిఫికెటులో చేర్చవలెనని దరఖాస్తు చేయబడిన తేదీన దానికిగల మార్కెటు విలువయై యుండును. |
| 1889లోని 7వ చట్టము. | 12ఏ. 1827లోని బొంబాయి స్మృతి యొక్క 8వ రెగ్యులేషను క్రింది సర్టిఫికెటు. | (1) ఋణములు మరియు ప్రతిభూతుల విషయమున— | సక్సెషను సర్టిఫికెటు యాక్టు, 1889 క్రింది సర్టిఫికెటు విషయమున గాని, సందర్భానుసారముగ అట్టి సర్టిఫికెటును విస్తరింపజేయు విషయమునగాని ఏ ఫీజును చెల్లింపవలసి యుండునో అదే ఫీజు. |
| | | (2) సర్టిఫికెటు మంజూరు చేయబడిన ఇతర ఆస్తి విషయమున— | |
| | | అట్టి ఆస్తియొక్క మొత్తము లేక విలువ వేయి రూపాయలకు మించినదై, పదివేల రూపాయలకు మించనిదైనప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై రెండు శాతము. |
| | | అట్టి మొత్తము, లేక విలువ పదివేల రూపాయలకు మించినదై, యేబదివేల రూపాయలకు మించనిదైనప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై రెండున్నర శాతము. |
| | | అట్టి మొత్తము, లేక విలువ యేబది వేల రూపాయలకు మించినదైనప్పుడు. | అట్టి మొత్తము, లేక విలువపై మూడుశాతము. |
| 1918లోని 6వ పంజాబు చట్టము.<br>1887 లోని 16వ చట్టము. | 13. పంజాబు న్యాయస్థానముల చట్టము, 1918 యొక్క 44వ పరిచ్ఛేదము క్రింద తన అధికారితను వినియోగించుటకై పంజాబు ఉన్నత న్యాయస్థానమునకుగాని, పంజాబు కౌలుదారీ చట్టము, 1887 యొక్క 84వ పరిచ్ఛేదము క్రింది దాని యొక్క పునరీక్షణాధికారితను వినియోగించుటకై పంజాబు విత్తీయ కమీషనరు యొక్క న్యాయస్థానమునకు గాని పెట్టుకొనబడిన దరఖాస్తు. | వివాదగ్రస్తమైయున్న విషయ వస్తువు యొక్క మొత్తము, లేక విలువ ఇరువది ఐదు రూపాయలకు మించనిదైనప్పుడు, | రెండు రూపాయలు. |
| | | అట్టి మొత్తము, లేక విలువ ఇరువది ఐదు రూపాయలకు మించినదైనప్పుడు. | అపీలు జ్ఞాపన పత్రముపై విధింపదగిన ఫీజు. |

# దావాలు వేయబడినపుడు విలువను బట్టి విధింపదగిన ఫీజు రేట్ల యొక్క పట్టిక

| విషయవస్తువు యొక్క మొత్తము, లేక విలువ ఈ క్రింది వాటికి మించినదైనప్పుడు | కాని, ఈ క్రింది వాటికి మించనిదైనప్పుడు | సరియైన ఫీజు | | |
|---|---|---|---|---|
| రూ. | రూ. | రూ. | అ. | పై. |
| (1) | (2) | (3) | | |
| ... | 5 | 0 | 6 | 0 |
| 5 | 10 | 0 | 12 | 0 |
| 10 | 15 | 1 | 2 | 0 |
| 15 | 20 | 1 | 8 | 0 |
| 20 | 25 | 1 | 14 | 0 |
| 25 | 30 | 2 | 4 | 0 |
| 30 | 35 | 2 | 10 | 0 |
| 35 | 40 | 3 | 0 | 0 |
| 40 | 45 | 3 | 6 | 0 |
| 45 | 50 | 3 | 12 | 0 |
| 50 | 55 | 4 | 2 | 0 |
| 55 | 60 | 4 | 8 | 0 |
| 60 | 65 | 4 | 14 | 0 |
| 65 | 70 | 5 | 4 | 0 |
| 70 | 75 | 5 | 10 | 0 |
| 75 | 80 | 6 | 0 | 0 |
| 80 | 85 | 6 | 6 | 0 |
| 85 | 90 | 6 | 12 | 0 |
| 90 | 95 | 7 | 2 | 0 |
| 95 | 100 | 7 | 8 | 0 |
| 100 | 110 | 8 | 4 | 0 |
| 110 | 120 | 9 | 0 | 0 |
| 120 | 130 | 9 | 12 | 0 |
| 130 | 140 | 10 | 8 | 0 |
| 140 | 150 | 11 | 4 | 0 |
| 150 | 160 | 12 | 0 | 0 |
| 160 | 170 | 12 | 12 | 0 |
| 170 | 180 | 13 | 8 | 0 |
| 180 | 290 | 14 | 4 | 0 |
| 190 | 200 | 15 | 0 | 0 |
| 200 | 210 | 15 | 12 | 0 |
| 210 | 220 | 16 | 8 | 0 |
| 220 | 230 | 17 | 4 | 0 |
| 230 | 240 | 18 | 0 | 0 |
| 240 | 250 | 18 | 12 | 0 |
| 250 | 260 | 19 | 8 | 0 |
| 260 | 270 | 20 | 4 | 0 |
| 270 | 280 | 21 | 0 | 0 |
| 280 | 290 | 21 | 12 | 0 |
| 290 | 300 | 22 | 8 | 0 |
| 300 | 310 | 23 | 4 | 0 |
| 310 | 320 | 24 | 0 | 0 |

| (1) | (2) | (3) | | |
|---|---|---|---|---|
| రూ. | రూ. | రూ. | అ. | పై. |
| 320 | 330 | 24 | 12 | 0 |
| 330 | 340 | 25 | 8 | 0 |
| 340 | 350 | 26 | 4 | 0 |
| 350 | 360 | 27 | 0 | 0 |
| 360 | 370 | 27 | 12 | 0 |
| 370 | 380 | 28 | 8 | 0 |
| 380 | 390 | 29 | 4 | 0 |
| 390 | 400 | 30 | 0 | 0 |
| 400 | 410 | 30 | 12 | 0 |
| 410 | 420 | 31 | 8 | 0 |
| 420 | 430 | 32 | 4 | 0 |
| 430 | 440 | 33 | 0 | 0 |
| 440 | 450 | 33 | 12 | 0 |
| 450 | 460 | 34 | 8 | 0 |
| 460 | 470 | 35 | 4 | 0 |
| 470 | 480 | 36 | 0 | 0 |
| 480 | 490 | 36 | 12 | 0 |
| 490 | 500 | 37 | 8 | 0 |
| 500 | 510 | 38 | 4 | 0 |
| 510 | 520 | 39 | 0 | 0 |
| 520 | 530 | 39 | 12 | 0 |
| 530 | 540 | 40 | 8 | 0 |
| 540 | 550 | 41 | 4 | 0 |
| 550 | 560 | 42 | 0 | 0 |
| 560 | 570 | 42 | 12 | 0 |
| 570 | 580 | 43 | 8 | 0 |
| 580 | 590 | 44 | 4 | 0 |
| 590 | 600 | 45 | 0 | 0 |
| 600 | 610 | 45 | 12 | 0 |
| 610 | 620 | 46 | 8 | 0 |
| 620 | 630 | 47 | 4 | 0 |
| 630 | 640 | 48 | 0 | 0 |
| 640 | 650 | 48 | 12 | 0 |
| 650 | 660 | 49 | 8 | 0 |
| 660 | 670 | 50 | 4 | 0 |
| 670 | 680 | 51 | 0 | 0 |
| 680 | 690 | 51 | 12 | 0 |
| 690 | 700 | 52 | 8 | 0 |
| 700 | 710 | 53 | 4 | 0 |
| 710 | 720 | 54 | 0 | 0 |
| 720 | 730 | 54 | 12 | 0 |
| 730 | 740 | 55 | 8 | 0 |
| 740 | 750 | 56 | 4 | |
| 750 | 760 | 57 | 0 | |
| 760 | 770 | 57 | 12 | 0 |
| 770 | 780 | 58 | 8 | 0 |
| 780 | 790 | 59 | 4 | 0 |
| 790 | 800 | 60 | 0 | 0 |

| (1) | (2) | (3) | | |
|---|---|---|---|---|
| రూ. | రూ. | రూ. | అ. | పై |
| 800 | 810 | 60 | 12 | 0 |
| 810 | 820 | 61 | 8 | 0 |
| 820 | 830 | 62 | 4 | 0 |
| 830 | 840 | 63 | 0 | 0 |
| 840 | 850 | 63 | 12 | 0 |
| 850 | 860 | 64 | 8 | 0 |
| 860 | 870 | 65 | 4 | 0 |
| 870 | 880 | 66 | 0 | 0 |
| 880 | 890 | 66 | 12 | 0 |
| 890 | 900 | 67 | 8 | 0 |
| 900 | 910 | 68 | 4 | 0 |
| 910 | 920 | 69 | 0 | 0 |
| 920 | 930 | 69 | 12 | 0 |
| 930 | 940 | 70 | 8 | 0 |
| 940 | 950 | 71 | 4 | 0 |
| 950 | 960 | 72 | 0 | 0 |
| 960 | 970 | 72 | 12 | 0 |
| 970 | 980 | 73 | 8 | 0 |
| 980 | 990 | 74 | 4 | 0 |
| 990 | 1,000 | 75 | 0 | 0 |
| 1,000 | 1,100 | 80 | 0 | 0 |
| 1,100 | 1,200 | 85 | 0 | 0 |
| 1,200 | 1,300 | 90 | 0 | 0 |
| 1,300 | 1,400 | 95 | 0 | 0 |
| 1,400 | 1,500 | 100 | 0 | 0 |
| 1,500 | 1,600 | 105 | 0 | 0 |
| 1,600 | 1,700 | 110 | 0 | 0 |
| 1,700 | 1,800 | 115 | 0 | 0 |
| 1,800 | 1,900 | 120 | 0 | 0 |
| 1,900 | 2,000 | 125 | 0 | 0 |
| 2,000 | 2,100 | 130 | 0 | 0 |
| 2,100 | 2,200 | 135 | 0 | 0 |
| 2,200 | 2,300 | 140 | 0 | 0 |
| 2,300 | 2,400 | 145 | 0 | 0 |
| 2,400 | 2,500 | 150 | 0 | 0 |
| 2,500 | 2,600 | 155 | 0 | 0 |
| 2,600 | 2,700 | 160 | 0 | 0 |
| 2,700 | 2,800 | 165 | 0 | 0 |
| 2,800 | 2,900 | 170 | 0 | 0 |
| 2,900 | 3,000 | 175 | 0 | 0 |
| 3,000 | 3,100 | 180 | 0 | 0 |
| 3,100 | 3,200 | 185 | 0 | 0 |
| 3,200 | 3,300 | 190 | 0 | 0 |
| 3,300 | 3,400 | 195 | 0 | 0 |
| 3,400 | 3,500 | 200 | 0 | 0 |
| 3,500 | 3,600 | 205 | 0 | 0 |
| 3,600 | 3,700 | 210 | 0 | 0 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| రూ. | రూ. | రూ. అ. పై. |
| 3,700 | 3.800 | 215 0 0 |
| 3,800 | 3,900 | 220 0 0 |
| 3,900 | 4,000 | 225 0 0 |
| 4,000 | 4,100 | 230 0 0 |
| 4,100 | 4,200 | 235 0 0 |
| 4,200 | 4,300 | 240 0 0 |
| 4,300 | 4,400 | 245 0 0 |
| 4,400 | 4,500 | 250 0 0 |
| 4,500 | 4,600 | 255 0 0 |
| 4,600 | 4,700 | 260 0 0 |
| 4,700 | 4,800 | 265 0 0 |
| 4,800 | 4,900 | 270 0 0 |
| 4,900 | 5,000 | 275 0 0 |
| 5,000 | 5,250 | 285 0 0 |
| 5,250 | 5,500 | 295 0 0 |
| 5,500 | 5,750 | 305 0 0 |
| 5,750 | 6,000 | 315 0 0 |
| 6,000 | 6,250 | 325 0 0 |
| 6,250 | 6,500 | 335 0 0 |
| 6.500 | 6,750 | 345 0 0 |
| 6,750 | 7,000 | 355 0 0 |
| 7,000 | 7,250 | 365 0 0 |
| 7,250 | 7,500 | 375 0 0 |
| 7,500 | 7,750 | 385 0 0 |
| 7,750 | 8,000 | 395 0 0 |
| 8,000 | 8,250 | 405 0 0 |
| 8,250 | 8,500 | 415 0 0 |
| 8,500 | 8,750 | 425 0 0 |
| 8,750 | 9,000 | 435 0 0 |
| 9,000 | 9,250 | 445 0 0 |
| 9,250 | 9,500 | 455 0 0 |
| 9,500 | 9,750 | 465 0 0 |
| 9,750 | 10,000 | 475 0 0 |
| 10,000 | 10,500 | 490 0 0 |
| 10,500 | 11,000 | 505 0 0 |
| 11,000 | 11,500 | 520 0 0 |
| 11,500 | 12,000 | 535 0 0 |
| 12,000 | 12,500 | 550 0 0 |
| 12,500 | 13,000 | 565 0 0 |
| 13,000 | 13,500 | 580 0 0 |
| 13,500 | 14,000 | 595 0 0 |
| 14,000 | 14,500 | 610 0 0 |
| 14,500 | 15,000 | 625 0 0 |
| 15,000 | 15,500 | 640 0 0 |
| 15,500 | 16,000 | 655 0 0 |
| 16,000 | 16,500 | 670 0 0 |
| 16,500 | 17,000 | 685 0 0 |
| 17,000 | 17,500 | 700 0 0 |
| 17,500 | 18,000 | 715 0 0 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| రూ. | రూ. | రూ. అ. పై. |
| 18,000 | 18,500 | 730 0 0 |
| 18,500 | 19,000 | 745 0 0 |
| 19,000 | 19,500 | 760 0 0 |
| 19,500 | 20,000 | 775 0 0 |
| 20,000 | 21,000 | 795 0 0 |
| 21,000 | 22,000 | 815 0 0 |
| 22,000 | 23,000 | 835 0 0 |
| 23,(00 | 24,000 | 855 0 0 |
| 24,000 | 25,000 | 875 0 0 |
| 25,000 | 26,000 | 895 0 0 |
| 26,000 | 27,000 | 915 0 0 |
| 27,000 | 28,000 | 935 0 0 |
| 28,000 | 29,000 | 955 0 0 |
| 29,000 | 30,000 | 975 0 0 |
| 30,000 | 32,000 | 995 0 0 |
| 32,000 | 34,000 | 1,015 0 0 |
| 34,000 | 36,000 | 1,035 0 0 |
| 36,000 | 38,000 | 1,055 0 0 |
| 38,000 | 40,000 | 1,075 0 0 |
| 40,000 | 42,000 | 1,095 0 0 |
| 42,000 | 44,000 | 1,115 0 0 |
| 44,000 | 46,000 | 1,135 0 0 |
| 46,000 | 48,000 | 1,155 0 0 |
| 48,000 | 50,000 | 1,175 0 0 |
| 50,000 | 55,000 | 1,200 0 0 |
| 55,000 | 60,000 | 1,225 0 0 |
| 60,000 | 65,000 | 1,250 0 0 |
| 65,000 | 70,000 | 1,275 0 0 |
| 70,000 | 75,000 | 1,300 0 0 |
| 75,000 | 80,000 | 1,325 0 0 |
| 80,000 | 85,000 | 1,350 0 0 |
| 85,000 | 90,000 | 1,375 0 0 |
| 90,000 | 95,000 | 1,400 0 0 |
| 95,000 | 1,00,000 | 1,425 0 0 |
| 1,00,000 | 1,05,000 | 1,450 0 0 |
| 1,05,000 | 1,10,000 | 1,475 0 0 |
| 1,10,000 | 1,15,000 | 1,500 0 0 |
| 1,15,000 | 1,20,000 | 1,525 0 0 |
| 1,20,000 | 1,25,000 | 1,550 0 0 |
| 1,25,000 | 1,30,000 | 1,575 0 0 |
| 1,30,000 | 1,35,000 | 1,600 0 0 |
| 1,35,000 | 1,40,000 | 1,625 0 0 |
| 1,40,000 | 1,45,000 | 1,650 0 0 |
| 1,45,000 | 1,50,000 | 1,675 0 0 |
| 1,50,000 | 1,55,000 | 1,700 0 0 |
| 1,55,000 | 1,60,000 | 1,725 0 0 |
| 1,60,000 | 1,65,000 | 1,750 0 0 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| రూ. | రూ. | రూ. అ. పై. |
| 1,65,000 | 1,70,000 | 1,775 0 0 |
| 1,70,000 | 1,75,000 | 1,800 0 0 |
| 1,75,000 | 1,80,000 | 1,825 0 0 |
| 1,80,000 | 1,85,000 | 1,850 0 0 |
| 1,85,000 | 1,90,000 | 1,875 0 0 |
| 1,90,000 | 1,95,000 | 1,900 0 0 |
| 1,95,000 | 2,00,000 | 1,925 0 0 |
| 2,00,000 | 2,05,000 | 1,950 0 0 |
| 2,05,000 | 2,10,000 | 1,975 0 0 |
| 2,10,000 | 2,15,000 | 2,000 0 0 |
| 2,15,000 | 2,20,000 | 2,025 0 0 |
| 2,20,000 | 2,25,000 | 2,050 0 0 |
| 2,25,000 | 2,30,000 | 2,075 0 0 |
| 2,30,000 | 2,35,000 | 2,100 0 0 |
| 2,35,000 | 2,40,000 | 2,125 0 0 |
| 2,40,000 | 2,45,000 | 2,150 0 0 |
| 2,45,000 | 2,50,000 | 2,175 0 0 |
| 2,50,000 | 2,55,000 | 2,200 0 0 |
| 2,55,000 | 2,60,000 | 2,225 0 0 |
| 2,60,000 | 2,65,000 | 2,250 0 0 |
| 2,65,000 | 2,70,000 | 2,275 0 0 |
| 2,70,000 | 2,75,000 | 2,300 0 0 |
| 2,75,000 | 2,80,000 | 2,325 0 0 |
| 2,80,000 | 2,85,000 | 2,350 0 0 |
| 2,85,000 | 2,90,000 | 2,375 0 0 |
| 2,90,000 | 2,95,000 | 2,400 0 0 |
| 2,95,000 | 3,00,000 | 2,425 0 0 |
| 3,00,000 | 3,05,000 | 2,450 0 0 |
| 3,05,000 | 3,10,000 | 2,475 0 0 |
| 3,10,000 | 3,15,000 | 2,500 0 0 |
| 3,15,000 | 3,20,000 | 2,525 0 0 |
| 3,20,000 | 3,25,000 | 2,550 0 0 |
| 3,25,000 | 3,30,000 | 2,575 0 0 |
| 3,30,000 | 3,35,000 | 2,600 0 0 |
| 3,35,000 | 3,40,000 | 2,625 0 0 |
| 3,40,000 | 3,45,000 | 2,650 0 0 |
| 3,45,000 | 3,50,000 | 2,675 0 0 |
| 3,50,000 | 3,55,000 | 2,700 0 0 |
| 3,55,000 | 3,60,000 | 2,725 0 0 |
| 3,60,000 | 3,65,000 | 2,750 0 0 |
| 3,65,000 | 3,70,000 | 2,775 0 0 |
| 3,70,000 | 3,75,000 | 2,800 0 0 |
| 3,75,000 | 3,80,000 | 2,825 0 0 |
| 3,80,000 | 3,85,000 | 2,850 0 0 |
| 3,85,000 | 3,90,000 | 2,875 0 0 |
| 3,90,000 | 3,95,000 | 2,900 0 0 |
| 3,95,000 | 4,00,000 | 2,925 0 0 |
| 4,00,000 | 4,05,000 | 2,950 0 0 |
| 4,05,000 | 4,10,000 | 2,975 0 0 |
| 4,10,000 | ——— | 3,000 0 0 |

# అనుసూచి-2

## నియత ఫీజులు

| సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|
| 1. దరఖాస్తు, లేక అర్జీ | (ఏ) ప్రభుత్వముతో వ్యవహారములు గల ఏ వ్యక్తిచేనైనను కస్టమ్సు, లేక ఎక్సైజు శాఖ యొక్క ఎవరేని అధికారికిగాని, ఎవరేని మేజిస్ట్రేటుకుగాని సమర్పించబడినదై, అట్టి దరఖాస్తు యొక్క విషయ వస్తువు కేవలము ఆ వ్యవహారములకే సంబంధించినదైనప్పుడు ;<br><br>లేక ప్రభుత్వముతో చేసికొనబడిన ప్రత్యక్ష ఒప్పందము క్రింద తాత్కాలికముగా సెటిల్ చేయబడిన భూమిని కలిగియున్న ఏ వ్యక్తిచేనైనను భూమిశిస్తుకు సంబంధించిన అధికారి కెవరికైనను సమర్పించబడినదై ఆ దరఖాస్తు, లేక అర్జీ యొక్క విషయ వస్తువు కేవలము అట్టి ఒప్పందమునకే సంబంధించినదైనప్పుడు ;<br><br>లేక ఏదేని స్థలపు పారిశుద్ధ్యము మరియు అభివృద్ధికై తత్సమయమున అమలునందున్న ఏదేని చట్టము క్రింద ఎవరేని పురపాలక కమీషనరుకు సమర్పించబడినదైనప్పుడు, ఆ దరఖాస్తు, లేక అర్జీ ఏకైకముగ అట్టి పారిశుద్ధ్యమునకైగాని అభివృద్ధికై గాని సంబంధించినదైనచో ;<br><br>లేక ఆరంభిక అధికారిత కలిగిన ప్రధాన సివిలు న్యాయస్థానముకానిదగు ఏదేని ఇతర సివిలు న్యాయస్థానమునకుగాని, 1865 లోని 11వ చట్టము క్రిందనైనను, 1868 లోని 16వ చట్టపు 20వ పరిచ్ఛేదము క్రిందనైనను నెలకొల్పబడిన ఏదేని లఘు వ్యాజ్య న్యాయస్థానమునకు గాని, కలెక్టరుకుగాని, ఇతర రెవిన్యూ అధికారికిగాని దావా, లేక కేసులోని విషయవస్తువు యొక్క మొత్తము, లేక విలువ యేబది రూపాయలకు తక్కువగా ఉండు దావా, లేక కేసు దేనికైనను సంబంధించి సమర్పించ బడినదైనప్పుడు ;<br><br>లేక, ఏదేని సివిలు, క్రిమినలు, లేక రెవిన్యూ న్యాయస్థానమునకు గాని, ఏదేని బోర్డుకు గాని, కార్య పాలకాధికారికి గాని అట్టి న్యాయస్థానము, బోర్డు, లేక అధికారిచే ఈయబడిన ఏదేని తీర్పు, డిక్రీ, లేక ఉత్తరువు యొక్క, లేక అట్టి న్యాయస్థానము, లేక కార్యాలయము నందలి రికార్డుపై గల ఏదేని ఇతర దస్తావేజు యొక్క నకలునైనను, అనువాదమునైనను పొందు నిమిత్తమై సమర్పించబడినదైనప్పుడు. | ఒక అణా. |

| | సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|---|
| | | (బీ) క్రిమినలు ప్రక్రియా స్మృతి క్రింద పోలీసు అధికారులు వారంటు లేకుండ అరెస్టుచేయ దగిన అపరాధము కానట్టి ఏదేని ఇతర అపరాధమును గూర్చిన ఫిర్యాదునైనను, లేక ఆరోపణనైనను కలిగియున్నదై ఏదేని క్రిమినలు న్యాయస్థానము నకు సమర్పించబడినదైనప్పుడు; | ఎనిమిది అణాలు |
| | | లేక, సివిలు, క్రిమినలు, లేక రెవెన్యూ న్యాయస్థానమునకైనను, కలెక్టరుకైనను ఈ చట్టముద్వారా వేరు విధముగ నిబంధనలు చేయబడనప్పుడు కలెక్టరుకు సమానమగు, లేక అధీనస్థమగు అధికారితగల ఎవరేని రెవిన్యూ అధికారికైనను, ఎవరేని మేజిస్ట్రేటుకు అతని కార్యపాలక హోదాలోనైనను సమర్పింపబడినదైనప్పుడు; లేక, రెవిన్యూను గాని, భాటకము (రెంటు)ను గాని న్యాయస్థానమునందు డిపాజిటుచేయుటకు; లేక, భూస్వామి తన కౌలుదారుకు చెల్లించ వలసిన నష్టపరిహార మొత్తము న్యాయస్థానమునే నిర్ధారణ చేయబడుట కొరకు. | ఎనిమిది అణాలు. |
| | | (సీ) ముఖ్యకమీషనరుకు గాని, ఇతర రెవిన్యూ, లేక కార్యపాలక ముఖ్య నియంత్రణాధికారికి గాని, రెవిన్యూ లేక సర్క్యూట్ కమీషనరుకు గాని, ఈ చట్టము ద్వారా వేరువిధముగ నిబంధనలు చేయబడనప్పుడు, ఒక డివిజనుయొక్క కార్యపాలక పరిపాలనా బాధ్యత అప్పగింపబడిన ఎవరేని ముఖ్య అధికారికి గాని, సమర్పింపబడినదైనప్పుడు ; | ఒక్క రూపాయి. |
| | | (డీ) ఉన్నత న్యాయస్థానమునకు సమర్పింపబడినదైనప్పుడు. | రెండు రూపాయలు. |
| | 1—ఏ. మరొక న్యాయస్థానము నుండి రికార్డులను తెప్పించుటకై ఏదేని సివిలు న్యాయస్థానమునకు చేయబడిన దరఖాస్తు. | న్యాయస్థానము దరఖాస్తును మంజూరు చేసి అట్టి రికార్డులను పంపుటకు తపాలాను ఉపయోగించవలసి యుండునని అభిప్రాయ పడినప్పుడు. | ఈ అనుసూచియొక్క 1వ అనుచ్ఛేదపు ఖండము (ఏ), ఖండము (బీ), లేక ఖండము (డీ) క్రింది దరఖాస్తుపై విధింప దగిన ఏదేని ఫీజుకు అదనముగ పన్రెండు అణాలు. |
| | 2. నిర్ధన వ్యక్తిగ దావా వేయుటకు అనుజ్ఞ కొరకగు దరఖాస్తు. | | ఎనిమిది అణాలు. |
| | 3. నిర్ధన వ్యక్తిగ అప్పీలు చేయుటకు అనుజ్ఞకొరకగు దరఖాస్తు. | (ఏ) జిల్లా న్యాయస్థానమునకు సమర్పింపబడినదైనప్పుడు. | ఒక్కరూపాయి. |
| | | (బీ) కమీషనరుకు గాని, ఉన్నత న్యాయస్థానమునకు గాని సమర్పింపబడినదైనప్పుడు. | రెండురూపాయలు. |
| 1876లోని 3వ బొంబాయి చట్టము. | 4. 1838 లోని 16వచట్టము క్రిందగాని, మామ్లతుదార్ల న్యాయస్థాన చట్టము, 1876 క్రిందగాని స్వాధీనమును పొందుటకగు దావాలోని దావాపత్రము, లేక అప్పీలు జ్ఞాపన పత్రము. | ... | ఎనిమిది అణాలు. |

| సంఖ్య | | సరియైన ఫీజు | |
|---|---|---|---|
| 5. జిరాయితీ హక్కును స్థాపించుటకు గాని, అట్టి హక్కు లేదని రుజువు పరచుటకు గాని వేయబడిన దావాలోని దావా పత్రము, లేక అపీలు జ్ఞాపన పత్రము. | | | |
| 6. ఈ చట్టము క్రిందవేరు విధముగ నిబంధనలు చేయబడనిదై, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 యొక్క ఏదేని పరిచ్ఛేదము క్రింద గాని, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద గాని న్యాయస్థానముచే నైనను, మేజిస్ట్రేటుచే నైనను చేయబడిన ఉత్తరువును పురస్కరించుకొని ఈయబడిన జామీను బాండు, లేక బాధ్యత కలిగించు ఇతర పత్రము. | | ఎనిమిది అణాలు | 1898 లోని 5వ చట్టము.<br>1908 లోని 5 వ చట్టము. |
| 7. భారత విడాకుల చట్టము యొక్క 49వ పరిచ్ఛేదము క్రింద బాధ్యతాస్వీకార పత్రము. | | | 1869 లోని 4 వ చట్టము. |
| 8. [రద్దు మరియు సవరణ చట్టము, 1891 (1891 లోని 12వది) ద్వారా రద్దుచేయబడినది.] | | | |
| 9. [రద్దు మరియు సవరణ చట్టము, 1891 (1891 లోని 12వది) ద్వారా రద్దుచేయబడినది.] | | | |
| 10. ముక్తారునామా, లేక వకాలతునామా. | ఏదేని ఒక కేసును నడుపుటకొరకై— | | |
| | (ఏ) ఈ సంఖ్య యొక్క ఖండములు (బీ) మరియు (సీ) లలో పేర్కొనబడినట్లు తప్ప, ఉన్నత న్యాయస్థానము కానట్టి ఏదేని సివిలు, లేక క్రిమినలు న్యాయస్థానమునకు, లేక ఏదేని రెవిన్యూ న్యాయస్థానమునకు లేక ఎవరేని కలెక్టరుకు, లేక మేజిస్ట్రేటుకు , లేక ఇతర కార్యపాలకాధికారికి సమర్పింపబడినదైనప్పుడు. | ఎనిమిది అణాలు. | |
| | (బీ) రెవెన్యూ కమీషనరుకైనను, సర్వ్యేట్ లేక కస్టమ్సు కమీషనరుకైనను, ముఖ్య రెవిన్యూ, లేక కార్యపాలక ప్రాధికారి కానట్టి ఒకడివిజను యొక్క కార్య పాలక పరిపాలనా బాధ్యత అప్పగింపబడిన ఎవరేని అధికారికైనను సమర్పింపబడినదైనప్పుడు. | ఒక్క రూపాయి. | |
| | (సీ) ఉన్నత న్యాయస్థానమునకు, ముఖ్య కమీషనరుకు, రెవిన్యూ బోర్డుకు, లేక ఇతర రెవిన్యూ లేక కార్యపాలక ముఖ్య నియంత్రణ ప్రాధికారికి సమర్పింపబడినదైనప్పుడు. | రెండురూపాయలు. | |

| | సంఖ్య | | సరియైన ఫీజు |
|---|---|---|---|
| | 11. డిక్రీపై గాని, డిక్రీవలె అమలు కలిగియుండు ఉత్తరువుపై గాని చేయబడిన అపీలు కానిదైనట్టి అపీలు జ్ఞాపన పత్రము. | (ఏ) ఉన్నత న్యాయస్థానము కానట్టి ఏదేని సివిలు న్యాయస్థానమునకు లేక ఉన్నత న్యాయస్థానముకానట్టి ఏదేని రెవిన్యూ న్యాయస్థానమునకు, లేక రెవిన్యూ లేదా కార్యపాలక ముఖ్య నియంత్రణప్రాధికారి కానట్టి కార్యపాలకాధికారికి సమర్పింపబడినదైనప్పుడు. | ఎనిమిది అణాలు. |
| | | (బీ) ఉన్నత న్యాయస్థానమునకు లేక ముఖ్య కమీషనరుకు, లేక ఇతర కార్యపాలక లేదా రెవిన్యూ ముఖ్య నియంత్రణ ప్రాధికారికి సమర్పింపబడినదైనప్పుడు. | రెండు రూపాయలు |
| | 12. కేవియట్. | .. | ఐదు రూపాయలు |
| | 13. 1859 లోని 10వ చట్టపు 26వ పరిచ్ఛేదము లేక 1862లోని బెంగాలు 6వ చట్టపు 9వ పరిచ్ఛేదము లేక 1869 లోని బెంగాలు 8వ చట్టపు 7వ పరిచ్ఛేదముక్రింది దరఖాస్తు. | | |
| 1866 లోని 21వ చట్టము. | 14. స్వదేశీ మతాంతరితుల వివాహ విచ్ఛేదన చట్టము, 1866 క్రింది దావాలోని అర్జీ. | | |
| 1908 లోని 5వ చట్టము. | 15. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ద్వారా రద్దు చేయబడినది. | | |
| 1889లోని 6వ చట్టము. | 16. ప్రొబేటు పరిపాలనా చట్టము, 1889 యొక్క 18వ పరిచ్ఛేదము ద్వారా రద్దు చేయబడినది. | | |
| | 17. ఈ క్రింది దావాలలో, అనగా:— | | |
| | (i) లెటర్సు పేటెంటు ద్వారా స్థాపితము కానివగు సివిలు న్యాయస్థానములలో దేనిదైనను, ఏ రెవిన్యూ న్యాయస్థానపుదైనను సంక్షిప్త నిర్ణయమునైనను లేక ఉత్తరువునైనను మార్చవలెనను, లేక త్రోసిపుచ్చవలెనను దావాలో, (ii) శిస్తు చెల్లించు సంపదల యొక్క స్వంతదార్ల | | పది రూపాయలు |

| సంఖ్య | సరియైన ఫీజు | |
|---|---|---|
| పేర్ల రిజిష్టరులోని ఏ నమోదు నైనను మార్చవలెనను, లేక రద్దు చేయవలెనను దావాలో,<br>(iii) పారిణామిక పరిహారము కోరబడని యెడల, ప్రఖ్యానాత్మక డిక్రీని పొందుటకగు దావాలో,<br>(iv) అధినిర్ణయమును ప్రతోసిపుచ్చవలెనను దావాలో,<br>(v) దత్తతను త్రోసి పుచ్చవలెనను దావాలో,<br>(vi) ఈ చట్టము ద్వారా వేరువిధముగా నిబంధనలు చేయ బడనిదై, వివాదగ్రస్తమైయున్న విషయవస్తువు యొక్క విలువ డబ్బు రూపమున అంచనా వేయుటకు సాధ్యపడని ప్రతి ఇతర దావాలో— దావా పత్రము, లేక అపీలు జ్ఞాపన పత్రము. | పది రూపాయలు. | |
| 18. [1]సివిలు ప్రక్రియా స్మృతి యొక్క 326వ పరిచ్ఛేదము క్రింద దరఖాస్తు. | | |
| 19. సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద న్యాయస్థానపు అభిప్రాయము కొరకు ప్రశ్నను వివరించుచు వ్రాతమూలకముగ చేసికొన్న కరారు | | 1908 లోని 5వ చట్టము. |
| 20. భారత విడాకుల చట్టము, 1869 యొక్క 44వ పరిచ్ఛేదము క్రింది అర్జీలు తప్ప, అదే చట్టము క్రింది ప్రతి అర్జీ మరియు అదే చట్టము యొక్క 55వ పరిచ్ఛేదము క్రింది ప్రతి అపీలు జ్ఞాపన పత్రము. | ఇరువది రూపాయలు. | 1869 లోని 4వ చట్టము. |
| 21. [2]పార్సీ మ్యారేజి అండ్ డైవర్స్ యాక్టు, 1865 క్రింది దావా పత్రము లేక అపీలు జ్ఞాపనపత్రము. | | 1865 లోని 15వ చట్టము. |

1 ఇప్పుడు మధ్యవర్తిత్వ చట్టము, 1940 (1940లోని 10 వ చట్టము) చూడుడు.
2 ఇప్పుడు పార్సీవివాహముల మరియు విడాకులచట్టము 1936 (1936 లోని 3వ చట్టము)చూడుడు.

## అనుసూచి—3

[19 ఐ పరిచ్ఛేదము చూడుడు]

(ఆవశ్యకమగు మార్పులేవేని ఉండుచో, వాటితో ఉపయోగింపబడవలసియుండు) మదింపు ప్రరూపము

..................................................న్యాయస్థానములో

మృతుడగు..................................................యొక్క వీలునామా ప్రొబేటు (లేక.........

..................................................యొక్క ఆస్తి మరియు రావలసిన బాకీల వ్యవహరణ)

విషయమున

..................................................అను నేను మృతుడగు..................................................

...............యొక్క వీలునామా నిర్వాహకుడవనియు, (లేక వీలునామా నిర్వాహకులలో ఒకడిననియు లేక రక్తసంబంధీకులలో ఒకడిననియు) మరియు పైన పేర్కొనబడిన మృతుని మరణ సమయమున అతని స్వాధీనములో ఉన్నవై, లేక అతని మరణ సమయమున అతడు హక్కు కలిగి యున్నవై నా చేతికి వచ్చిన, లేక రాగల యావదాస్తిని మరియు రావలసిన బాకీలను ఈ అఫిడవిట్టుకు గల అనుబంధము—ఏ లో నేను ఉన్నదున్నట్లు పొందుపరచితిననియు సత్యానిష్ఠతో ప్రతిజ్ఞ చేసి/ప్రమాణముచేసి చెప్పుచున్నాను.

2. శాసనానుసారముగ తగ్గించుటకు నాకు అనుమతి ఉండు అంశములనన్నింటిని అనుబంధము-బీలో ఉన్నదున్నట్లు పొందుపరచితినని కూడ నేను చెప్పుచున్నాను.

3. సదరు ఆస్తులు, కడపట పేర్కొనబడిన అంశములు మాత్రమే మినహాయింపబడినవై, సదరు మృతుని మరణ తేదీనుండి భాటకము (రెంటు)లు, వడ్డీ, లాభాంశములు (డివిడెండ్లు) మరియు పెరిగిన విలువలు అన్నియు చేరి యున్నవై,..................................................తక్కువ విలువ కలిగినవని కూడ నేను చెప్పుచున్నాను.

## అనుబంధము—ఏ.

### మృతుని స్థిర, చరాస్తుల మదింపు.

రూ. అ. పై.

ఇంటిలోను, బ్యాంకులలోను గల నగదు, గృహోపకరణములు, ధరించు దుస్తులు, పుస్తకములు, ప్లేటు, వెండి—బంగారము, రత్నములు మొదలగునవి.

(నిర్వాహకుని, లేక వ్యవహారకుని అత్యంత విశ్వాసము మేరకు అంచనావేయబడిన విలువను తెలియ పరచుము.)

పబికు ఋణ కార్యాలయములో అంతరణ చేయబడదగు ప్రభుత్వ ప్రతిభూతులలో గల ఆస్తి.

(వివరములను మరియు ఆ దినమునగల వెలను బట్టి నిర్ధారించిన విలువను, దరఖాస్తుచేయు సమయము వరకు వడ్డీని లెక్కకట్టుచు వేరుగ దానిని కూడా తెలియపరచుము)

..................................................తో కూడిన స్థిరాస్తి.

(ఇండ్ల విషయములో నిర్ధారిత విలువ ఏదేని ఉండునెడల దానిని, మార్కెటు విలువ అంచనావేయబడి ఎన్ని సంవత్సరముల పన్నుగా నిర్ధారణ చేయబడినదో ఆ సంవత్సరముల సంఖ్యను, మరియు భూమి విషయములో విస్తీర్ణమును, మార్కెటు విలువను మరియు ప్రాప్తించిన మక్తాలనన్నింటిని చూర్చిన వివరములను తెలియపరచుము.)

లీజుకీయబడిన ఆస్తి..................................................

[మృతుడు కొన్ని సంవత్సరములకు అంతమగు ఏవేని లీజులను కలిగియున్నచో ఎన్ని సంవత్సరముల లాభదాయక భాటకములు (రెంటులు) కొనుగోలు ఖరీదుగా అంచనా వేయ

రూ. అ. పై.

బడినవో ఆ సంవత్సరముల సంఖ్యను మరియు అట్టి నాటియొక్క విలువను, మరణ తేదీన రావలసియున్న బకాయిలను మరియు ఆ తేదీనుండి దరఖాస్తు చేయు సమయమువరకు స్వీకరింపబడిన లేక రావలసియున్న భాటకము (రెంటు) లన్నింటిని వేరుగ పొందుపరచుచు తెలియపరచుము. ]

పబ్లికు కంపెనీలలో గల ఆస్తి...............

(వివరములను మరియు ఆ దినమునగల వెలను బట్టి లెక్కకట్టబడిన విలువను, దరఖాస్తు చేయు సమయము వరకు వడ్డీని లెక్కకట్టి, వేరుగ దానిని కూడా తెలియపరచుము. )

జీవిత భీమా పాలసీ, తాకట్లపై రావలసియున్న డబ్బు, బాండ్లు, తాకట్లు, వినిమయపత్రములు, నోట్లువంటి ఇతర ప్రతిభూతులు మరియు డబ్బు కొరకగు ఇతర ప్రతిభూతులు.

(పూర్తి మొత్తమును, దరఖాస్తుచేయు సమయమువరకు వడ్డీని లెక్కకట్టి, వేరుగా దానిని కూడ తెలియపరచుము. )

పుస్తక ఋణములు ...

( వసూలు కాజాలనివి కానట్టివి)

వర్తక నిల్వలు..............

( అంచనా వేయబడిన విలువ ఏదేని ఉండునెడల, దానిని తెలియపరచుము. )

పై శీర్షికల క్రిందకు చేరని ఇతర ఆస్తి...........................

( అంచనా వేయబడిన విలువ ఏదేని ఉండు నెడల, దానిని తెలియపరచుము. )

మొత్తము :

సుంకమునకు లోనుకానిదై, అనుబంధము—బీ. లో చూపబడిన మొత్తమును తగ్గించుము.

నికర మొత్తము :

## అనుబంధము—బీ.

ఋణములు మొదలగు వాటి అనుసూచి.

రూ. అ. పై.

మృతుని నుండి రావలసినవై చెల్లింపబడవలసియుండి శాసనానుసారముగ సంపద నుండి చెల్లింపబడవలసిన ఋణముల మొత్తము.

అంత్యక్రియల వ్యయము మొత్తము...................

తాకట్టు అభిభారముల మొత్తము................................

మేలు పొందరానిది లేక, మేలుచేకూర్చు హితమును ఒసగుటకు సాధారణాధికారము నీయనిదగు ట్రస్టు ఆస్తి.

సుంకమునకు లోనుకాని ఇతర ఆస్తి.......................

మొత్తము :

వి. ఎస్. రమాదేవి

కార్యదర్శి, భారతప్రభుత్వము.

భారత ప్రభుత్వము తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించి ప్రచురించబడినది.

1989

CA 8/88—9